

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

## గ్రామ సర్పంచులు అంజయ్య , స్వామి

ఆలేరు నవంబర్ 13 (ప్రజా జ్యోతి)

రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోస పోవద్దని గ్రామ సర్పంచులు గోలను ఆంజనేయులు , కందుల స్వామి అన్నారు.

వివరాలు 2లో





శనివారం 14 నవంబర్ 2026 పేజీలు:17




# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- కోదాడ నియోజకవర్గంలో నూతన చేయూత పింఛన్ల పంపిణీ
- కొత్తగా 4,674 మంది అర్హులకు ఆర్థిక భరోసా
- మొత్తం లబ్ధిదారుల సంఖ్య 41,794కు చేరిక- ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**కోదాడ టౌన్ నవంబర్ 13(ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చేయూత పింఛన్ పథకం కింద నూతనంగా మంజూరైన పింఛన్లను కోదాడ ఎమ్మెల్యే సలమాద పద్మావతి రెడ్డి అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని ఆర్ఎన్వీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాలతో పాటు కోదాడ పట్టణ పరిధికి చెందిన నూతన లబ్ధిదారులకు ఆమె స్వయంగా పింఛన్లను అందజేశారు.

– వివరాలు 2లో

## దేవరకొండ మండలంలో 1,150 మందికి

# కొత్త చేయూత పింఛన్లు

- పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం
- ఎమ్మెల్యే బాలు నాయక్





**దేవరకొండ, నవంబర్ 13, (ప్రజా జ్యోతి) :**

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క కొత్త పింఛన్ కూడా మంజూరు చేయని నాయకులు నేడు పేదల సంక్షేమం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ విమర్శించారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని సాయి శివ ఫంక్షన్ హాల్‌లో దేవరకొండ మండలం, పట్టణానికి చెందిన 1,150 మంది లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వులను ఎమ్మెల్యే బాలు నాయక్ పంపిణీ చేశారు.

– వివరాలు 2లో

# ఈ నెల 19 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు

18 నుంచి 59 ఏళ్ల వయసున్న వారు అర్హులు

– కలెక్టర్ అనురాగ్ జయంతి



**భువనగిరి నవంబర్ 13 (ప్రజా జ్యోతి న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ఈ నెల 19వ తేదీ నుంచి జిల్లాలో అమలు చేయనున్నట్లు కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు.

– వివరాలు 2లో

# దాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని బిజెపి ధర్నా

**వలిగొండ నవంబర్13 (ప్రజాజ్యోతి న్యూస్)**

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో రైతులు నిల్వ చేసిన వరి దాన్యం కొనుగోళ్లు ప్రార్శంభించాలని బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో రోడ్డుపై వడ్లు పోసి ధర్నా చేపట్టి మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాలలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులు నిల్వ చేసిన వరి దాన్యాన్ని 20 రోజులుగా నిల్వ చేసి ఇబ్బందులు ఎదురుకుంటున్నారని, ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంతో కొనుగోళ్లు ఇప్పటి వరకు ప్రారంభించలేదని అన్నారు.



– వివరాలు 2లో

# దేవరకొండ మండలంలో 1,150 మందికి కొత్త చేయూత పింఛన్లు

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు కొత్త పింఛన్ల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, అర్హులైన పేదలకు కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళా సంఘాలకు రుణాలు, సన్న బియ్యం పంపిణీ, సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్, రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు.అలాగే మహిళల భద్రత కోసం ఇందిరమ్మ భీమా, మహిళా సంఘాలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు మహిళా సమాఖ్య భవనాల నిర్మాణం వంటి కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గత పాలకులు పదేళ్లలో చేయలేని పనులను ప్రజా ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపుతోందని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టడం కాకుండా, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధితో పాటు పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, ఆలంపల్లి నర్సింహా, హనుమంతు వెంకటేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ రయీస్, మండల అధ్యక్షుడు మారుపాకుల సురేష్ గౌడ్, దూదిపాల వేణుధర్ రెడ్డి, లోకసాని శ్రీధర్ రెడ్డి, కొర్ర రాంసింగ్ నాయక్, పట్టణ కౌన్సిలర్లు, మండల సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు, పింఛన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాలకు ఆర్థిక భరోసా, సామాజిక భద్రత కల్పించాలనే ఉన్నత లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.సమాజంలో ఆసరా కోరుకునే వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులకు ఈ చేయూత పింఛన్లు ఎంతో అండగా నిలుస్తాయని పేర్కొన్నారు. అర్హులైన ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా





పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరిగిందని స్పష్టం చేశారు.? నియోజకవర్గంలో పెరిగిన లబ్ధిదారుల సంఖ్య కోదాడ నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే 37,120 మంది లబ్ధిదారులు ప్రతి నెలా క్రమం తప్పకుండా పింఛన్లు పొందుతున్నారని ఎమ్మెల్యే వివరించారు.వీరికి అదనంగా సెప్టెంబర్ 2026 నుంచి కొత్తగా మరో 4,674 మందికి ప్రభుత్వం నూతన పింఛన్లను మంజూరు చేసిందని తెలిపారు. దీంతో నియోజకవర్గంలో మొత్తం పింఛన్ లబ్ధిదారుల సంఖ్య 41,794కు చేరుకుందని, తద్వారా వేలాది కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు నేరుగా అందుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు.?ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్మన్ మల్లేశ్వరి, కమిషనర్ రమాదేవి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు తూణం కృష్ణ, కొల్లా కోటి రెడ్డి, బాలేంద్ర, వివిధ శాఖల సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సుందరి వెంకటేశ్వర్లు, దండా వీరభద్రం, గురుమూర్తి, కార్యకర్తలు, నూతన పింఛన్ లబ్ధిదారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

మొదటిపేజీ తరువాయి

శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని దిలావర్పూర్ ఇక్కుర్తి గ్రామాలలో ఐకెపి కేంద్రాలు ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాజేంద్రప్రసాద్, ఏపిఎం ఆనంద్, సీఈవో సంతోష, పిఎసిఎస్ చైర్మన్ సుబ్రహ్మణ్యం, రైతులు పరశురాములు ,కొమురయ్య, అబ్బులు,స్వామి, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.




# ఈ నెల 19 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు

మొదటిపేజీ తరువాయి



శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పథకం అమలుపై పలు సూచనలు చేసినట్లు పేర్కొన్నారు.తెలంగాణలో జన్మించి 18 నుంచి 59 ఏళ్ల వయసు కలిగిన ప్రతి ఒక్కరూ ఈ పథకంలో బీమా పొందేందుకు అర్హులని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల పరిధిలో ఈ నెల 19 నుంచి ప్రత్యేక నమోదు కేంద్రాలు, క్యాంపులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తు ఫారాలు, అవసరమైన పత్రాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పథకంపై విస్తృత ప్రచారం నిర్వహించి అర్హులందరికీ అవగాహన కల్పించాలని, నమోదు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

# దాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని బిజెపి ధర్నా

మొదటిపేజీ తరువాయి



స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నామ మాత్రంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. కాని ఏ ఒక్క కేంద్రంలో ఒక్క గింజ కొనుగోలు చేయలేదు. వెంటనే కొనుగోళ్లు ప్రారంభించక పోతే జిల్లా రైతులను ఏకం చేసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏలే చంద్ర శేఖర్,కొప్పుల యాదిరెడ్డి,బొల్ల సుదర్శన్, ఫక్కీరు రాజేందర్ రెడ్డి, కందుల తానీష గౌడ్, బంధారాపు లింగ స్వామీ, రాచకొండ కృష్ణ, లోడె లింగ స్వామీ గౌడ్, మైసొల్ల మత్స్యగిరి, అమరేందర్, అరుణ్ గౌడ్, మంద నర్సింహా, బచ్చు శ్రీనివాస్, రాంచెంద్రం తదితరులు పాల్గొన్నారు.

# టివివి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ 15న స్మరకోపన్యాస

**నిడమనూరు,నవంబర్ 13(ప్రజాజ్యోతి):**

తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో నవంబర్ 15 నఆదివారం హైదరాబాద్ లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్మరకోపన్యాస నిర్వహించినట్లు తెలంగాణ విద్యావంతుల వేదిక సాంస్కృతిక విభాగం జిల్లా కన్వీనర్ కంచి శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం స్వీయ అస్తిత్వం కోసం, ప్రజాస్వామ్య పరివర్తన కోసం కన్నీళ్ళు, రక్తం కలగలిసిన అసంఖ్యాక బలిదానాలను చేసింది. ఈ కోరికనే తన స్వీయజీవితాన్ని మండించి, మూడుతరాల ఉద్యమానికి వంతెనగా మారి తెలంగాణ లక్ష్యాన్ని తీరం చేర్చిన వైతాళికుడు ఆచార్య జయశంకర్ సర్ అని కొనియాడారు.స్వరాష్ట్రంలో ఉపాధి అవకాశాలు, సామాజిక న్యాయం, ప్రజాస్వామికస్వేచ్ఛ సాధించుకుంటారని, తెలంగాణ చారిత్రక స్ఫూర్తి పునాదిగా అధికారాన్ని ప్రజలు నియంత్రిస్తారని ఆచార్య జయశంకర్ భావించారు. కాబట్టి విద్యావంతులు మౌనంగా ఉంటే భవిష్యత్తు సమాజాన్ని కాపాడలేమని, గతంలో చేసిన త్యాగాలకు విలువ ఉండదని, ఉద్యమాల విలువలకు సమాజంలో నీడ ఉండదని, తెలంగాణ ఏర్పాటు అనంతరం కూడా అంతర్గత దోపిడీ విధానాలను కొనసాగుతాయని, నిరంతరం పోరాటం చేయగలిగే చైతన్యవంతమైన పౌర సమాజం తెలంగాణలో ఎల్లకాలం ఉంటుందని జయశంకర్ సార్ విశ్వసించిందు . ఈ దోపిడీ విధానాలను ఎదుర్కొనేందుకు మరింత పదునైన పోరాటాలు చేయాల్సిన అవసరం ఉంది. ఆ ఆశనే 2004లో ఉద్యమ భావజాల వ్యాప్తి కోసం వారి అధ్వర్యంలో ఏర్పడిన తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం స్వయం పాలన పేరు మీద గత పాలకుడు చేసిన మోసాలను, ఉద్యమ పీఠికను విధ్వంసం చేసి వారి కోసం ఉద్యమించిన తీరును విప్పిచెప్పింది.



ఉద్యమసంస్థలను, ఉద్యమకారులను సంఘటితం చేసి ఆ నియంతను తొలగించడంలో టి.వి.వి విశేష కృషి చేసిందని ప్రస్తుత ఈ ప్రభుత్వం అనుసరిస్తున్న అనాలోచిత విధానాలను, విధ్వంసక అభివృద్ధి నమూనా పై అంతే స్థాయిలో పోరాడుతుంది .ఈ క్రమంలో ఉద్యమ ఆకాంక్షలని సాధించుకోవడానికి కూడా జయశంకర్ సార్ ప్రభోదించిన ఉద్యమ స్ఫూర్తి ఏకైక మార్గం అని విశ్వసిస్తుందని అన్నారు.మరోవైపు బహుళత్వ భారతదేశాన్ని అసహన సమాజంగా మార్చివేయడం కోసం తరాలుగ పోగుచేసుకున్న మహత్తర భారతీయభావనను కేంద్రపాలకులు చిదిమివేస్తున్నారు. ఈ దేశ నేల, నీరు, అడవులు, కార్మిక మానవ శక్తులను తన స్వదేశీ, విదేశీ కార్పోరేట్ మిత్రులకు అప్పనంగా కట్టబెడుతూనే ఇక్కడి ప్రజల ధార్మిక జీవితాన్ని కూడ తన ఆధీనంలోకి తీసుకుంటున్నారు. ఈ పరిస్థితులలో తమ హేవభావాల చాటున కప్పివేయబడిన కుయుక్తులను బయటపెట్టేందుకు ప్రయత్నించిన వ్యక్తులను, పౌరసమాజాన్ని రక్తపు మడుగులలోకి, భయ సంస్కృతిలోకి, మౌన లొంగుబాటులోకి పంపుతున్నారు. సమాజాన్ని చీకట్లు కమ్మేస్తున్నప్పుడు, ఆధిపత్య శక్తులు పంజావిసురుతున్న విధ్వంసక పాలనా విధానాలను ప్రతిఘటించకపోతే ఈ దేశాన్ని, ఉదాత్త విలువల రాజ్యాంగాన్ని, ఉద్యమ ఆకాంక్షలను రక్షించుకోలేము. అంతేగాక సమాజ పరివర్తన పాదాలు వెనక్కి విరిచివేయబడతాయి. అందుకే ఈ పాలనావిధానాలను ఎదురిద్దాం. సంఘటితంగా, సమస్వయంతోనూ, సమాంతరంగా పనిచేసేందుకు ప్రొఫెసర్ జయశంకర్ సార్ చూపిన తోవలో పనిచేసే వారిని కలుపుకోవడానికైనా వారితో కలిసి నడవటానికైనా చారిత్రక ప్రాధాన్యత, వర్తమాన పోరాటగరిమ కలిగిన సంస్థగా తెలంగాణ విద్యావంతుల వేదిక చిత్తశుద్ధితో కృషి చేస్తుంది అని అన్నారు.ఈ ప్రయత్నంలో భాగంగానే ఈ సారి కూడ జయశంకర్ సార్ 15 వ స్మారకోపన్యాసాన్ని నవంబర్ 15న నిర్వహించడం జరుగుతుంది.ఈ సదస్సు కు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జర్నలిజంలో అనుభవాలు కలిగిన "ది వైర్" వ్యవస్థాపక సంపాదకులు సిద్ధార్థ వరదరాజన్ తో పాటు సీనియర్ జర్నలిస్టు ఉమా సుధీర్ లు ప్రసంగించనున్నారు.తెలంగాణ ఉద్యమకారులు ప్రజా,కుల సంఘాల పెద్దలు, మేధావులు,యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**ఆలేరు నవంబర్ 13(ప్రజా జ్యోతి)**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని బిజెపి మండల పట్టణ అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్, నంద గంగేష్ లు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మార్కెట్ యార్డ్ ,షరాజీ పేట గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు రైతన్నలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యతలేని కరెంటు కొరతతో కోతులతో రైతన్నలు ఎన్నో కష్ట నష్టాలను ఓర్చుకుంటూ పంట పండించి విక్రయించడానికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. రైతన్నలను నట్టేట ముంచడమే పనిగా పెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నానా కష్టాలకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కల్లాలలో వరి ధాన్యం రాశులతో వడ్లు కొనుగోలు చేయాలని అధికారులను ప్రాధేయపడుతూ రైతులు కంటతడి పెడుతున్నారని తెలిపారు.



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి రైతులను అన్ని విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. వారం రోజుల్లో కాంటాలు పెట్టి ఒడ్లు కొనుగోలు చేయకపోతే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే ను ఆలేరులో తిరగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కామిటికారి కృష్ణ కౌన్సిల్ నెంబర్ వడ్డేమాన్ నరేందర్ జిల్లా కిషన్ మోర్చా నాయకులు



తునికి దశరథ పూల హనుమంతు కంతుల శంకర్ ప్రధాన కార్యదర్శిలు ఏలగల వెంకటేష్ సుంకరి సృజన్ శేషత్వం అమరేందర్ మాజీ పట్టణ బడుగు జాంగిర్ కార్యదర్శులు బైరి మహేందర్ గౌడ్ సిహెచ్ నాగరాజు బీజేవైఎం మండల అధ్యక్షుడు మంత్రి సాయి ప్రసాద్ నాయకులు కళ్లెం యాదగిరి బీజాని కొమరయ్య సుక్కరాజు స్వామి గాజుల సారయ్య అంజయ్య కట్టెగుమ్ముల లక్ష్మారెడ్డి దూడల అఖిల్ పెండ్యాల దుర్గ ప్రసాద్ రైతులు కుమ్మరి నరసింహులు లక్ష్మి సీస రేణుక యాదగిరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుడిబండలో 64 మందికి ఆసరా పింఛన్ల పంపిణీ

## అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు అందజేసిన సర్పంచ్ మందుల నాగయ్య

**కోదాడ రూరల్, నవంబర్ 13 (ప్రజా జ్యోతి):**

అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే లక్ష్యంగా గుడిబండ గ్రామంలో 64 మంది లబ్ధిదారులకు ఆసరా పింఛన్లను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య ఆధ్వర్యంలో శు








క్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మందుల నాగయ్య మాట్లాడుతూ గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు ఆసరా పింఛన్లు మంజూరు కావడం సంతోషకరమని అన్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. పింఛన్లు వృద్ధులు, వితంతువులు, ఇతర అర్హులైన నిరుపేదలకు ఆర్థిక భరోసాగా నిలుస్తాయని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తామని, గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధుల సహకారంతో నిరంతరం పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు. పింఛన్లు మంజూరైన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇర్ల జయసింహారెడ్డి, వార్డు సభ్యులు ఎర్రగాని నాగశేషు, దార అఖిల, ఎర్రమల రోజా, రాజుల లింగయ్య తదిత.

# పొట్టెపాక రాములమ్మ మృతదేహానికి ఎమ్మెల్యే బాలు నాయక్ ఘన నివాళి

## - పెద్దమునిగల్‌లో

## కుటుంబ సభ్యులకు పరామర్శ..

## ప్రగాఢ సానుభూతి

**దేవరకొండ, నవంబర్ 13, (ప్రజా జ్యోతి) :**

నేరేడుగొమ్ము మండలం పెద్దమునిగల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ ఎంపీటీసీ పొట్టెపాక మురళీకృష్ణ తల్లి పొట్టెపాక రాములమ్మ మృతి పట్ల దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.రాములమ్మ మృతి విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శుక్రవారం పెద్దమునిగల్ గ్రామంలోని ఆమె స్వగృహానికి చేరుకుని పార్థివ దేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పొట్టెపాక మురళీకృష్ణతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, రాములమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కోతి యుగంధర్ రెడ్డి, లోకసాని కృష్ణయ్య, గిరి యాదయ్య, పులికంటి సుధాకర్, కేతావత్ హేమ్లా, నకిరేకంటి రజినీకుమార్, ఇంద్రావత్ శ్రీను, కొప్పుల సురేందర్ రెడ్డి, కేతావత్ కిషన్, రామావత్ మోహన్, నియోజకవర్గ రేషన్ డీలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# కిసాన్ సభ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

## - సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను- నిడమనూరులో పోస్టర్ ఆవిష్కరిస్తూ

## - లక్ష మందితో నల్గొండ లో భారీ బహిరంగ సభ - వేలాది మందితో రెడ్ షర్ట్ ,రెడ్ శారీస్ వాలంటీర్ల కవాతు

## - మూడు రోజులపాటు దేశవ్యాప్త రైతు ప్రతినిధులతో మహాసభలు

**నిడమనూరు,నవంబర్ 13 (ప్రజాజ్యోతి):**

పోరాటాల పురిటిగడ్డ, నిజాం నవాబును సైతం గడగడలాడించి బక్క రైతు చేత పట్టి దున్నిటోడికే భూమి అంటున్నా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పక్షాన ఎర్రజెండా నాయకత్వంలో సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సాగించిన నల్లగొండ జిల్లా మరొక్కసారి ఎర్రగొండ మారి అఖిలభారత 36వ రైతు మహాసభలకు ఆతిథ్యం ఇవ్వబోతుందని నవంబర్ 16నుంచి 18 వరకు జరిగే మహాసభలను,15న నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల మైదానంలో లక్ష మందితో జరిగే భారీ బహిరంగ సభ, రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు, భారీ ర్యాలీని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను ప్రజలను రైతులను కోరారు. శుక్రవారం నిడమనూరు మండల కేంద్రంలో మహాసభల జయప్రదానికి పోస్టర్ ఆవిష్కరిస్తూ ఆయన మాట్లాడుతు దేశ స్వాతంత్రం ముందు బ్రిటిష్ వారితో, స్వాతంత్రానంతరం భూస్వాములు పెట్టుబడిదారులు జాకీర్దారులు జమీందారులు నిజాం నవాబులకు వ్యతిరేకంగా ఎర్రజెండా నాయకత్వాన్ని కిసాన్ సభ పనిచేస్తుందని అన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం దేశ స్వాతంత్రాన్ని సార్వభౌమత్వాన్ని తాకట్టుపెట్టి అమెరికాతో స్వచ్ఛ ఒప్పందాలు కుదుర్చుకుంటూ దేశంలో వ్యవసాయ రంగానికి రక్షణ లేకుండా రైతుల పొట్ట కొడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకొస్తుందని అన్నారు. దేశంలో రైతుల ఎదుర్కొంటున్న సమస్యల పైన కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న రైతు వ్యతిరేక విధానాల పైన విదేశీ స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాల వల్ల రైతులకు ప్రజలకు జరుగుతున్న నష్టాలని ప్రజలకు రైతులకు వివరిస్తూ వ్యవసాయ రంగ కార్పొరేట్ ఈకరణ కొరకు ఏఐకేఎస్ పార్లమెంటులోనూ బయట పోరాడుతుందని అన్నారు. కేంద్రంలోని మోడీ నిరంకుశ విధానాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా రైతులు ఢిల్లీ నడిబొడ్డున 13 నెలల పాటు చేసిన విరోచిత పోరాటానికి కేంద్ర ప్రభుత్వం తలవగక తప్పలేదని ఆస్ఫూర్తితో నల్లగొండలో జరిగే అఖిల




భారత రైతు మహాసభలను అన్ని వర్గాల ప్రజలు ఆదరించి జయప్రదం చేయాలని రాష్ట్రంలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి రైతులకు గిట్టుబాటు ధర ఎరువులు సబ్సిడీలు సకాలంలో అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కోమల గురువయ్య ,మల్లీ కంటి చంద్రశేఖర్, కుంచెం శేఖర్, వెంపటి మహేష్ ,నడ్డి నాగరాజు,తదితరులు ,పాల్గొన్నారు.

# చీమలగడ్డలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**నల్లగొండ నవంబర్ 13: (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

నకిరేకల్ పట్టణంలోని చీమలగడ్డలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయానికి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలు, అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు.అనంతరం రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో తరలించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆయన పేర్కొన్నారు.





# బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

**వలిగొండ నవంబర్ 13 (ప్రజాజ్యోతి న్యూస్):**

మండలంలోని వెంకటాపురం శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఈ నెల 19 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. శుక్రవారం ఎమ్మెల్యేను కలిసి ఆహ్వాన పత్రిక అందజేసి, స్వామివారి కల్యాణోత్సవానికి కుటుంబ సమేతంగా హాజరుకావాలని కోరారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ వెంకటయ్య, కమిటీ చైర్మన్ తుమ్మల శ్రీనివాస్, అర్చకులు, కమిటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



# రైతుల రాకపోకలకు గ్రావెల్ రోడ్డు నిర్మాణం

## రూ.10 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో రోడ్డు పనులు పూర్తి

### - ప్రారంభించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





**దేవరకొండ, నవంబర్ 13, (ప్రజా జ్యోతి) :**

రైతుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ పట్టణంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో ఆర్‌అండ్‌బీ అతిథి గృహం నుంచి ఖిల్లా గుట్ట వెనుక భాగంలో ఉన్న వ్యవసాయ భూములకు వెళ్లేందుకు ఎస్‌డీఎఫ్ నిధులు రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రావెల్ రోడ్డును శుక్రవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నూతనంగా నిర్మించిన ఈ రహదారితో స్థానిక రైతులకు వ్యవసాయ భూములకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని తెలిపారు. ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు, ఎరువులు, విత్తనాలను పొలాలకు తీసుకెళ్లేందుకు ఈ రోడ్డు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో రైతులు ఎదుర్కొనే రవాణా ఇబ్బందులు తొలగి, వ్యవసాయ పనులు సజావుగా సాగేందుకు దోహదపడుతుందని అన్నారు.రైతుల అవసరాలను గుర్తించి వారి సమస్యల పరిష్కారానికి, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, చిలువేరు కాశీనాథ్, ఆలంపల్లి నర్సింహా, హనుమంతు వెంకటేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ రయీస్, మండల అధ్యక్షుడు మారుపాకుల సురేష్ గౌడ్, దూదిపాల వేణుధర్ రెడ్డి, వడ్త్యా దేవేందర్, సంబంధిత అధికారులు, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ తమ్మరలో భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

**కోదాడ టౌన్, నవంబర్ 13 (ప్రజా జ్యోతి):**



కోదాడ పట్టణ పరిధిలోని తమ్మర నాగేంద్ర స్వామి పుట్ట వద్ద నాగుల చవితి వేడుకలు శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఉదయం తెల్లవారు జాము నుంచే మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి పుట్టలో పాలు పోసి స్వామి వార్లకు అభిషేకాలు నిర్వహించి సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి మొక్కులు చెల్లించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం సుబ్రమణ్యేశ్వర స్వామి కళ్యాణాన్ని కనుల పండువగ జరిపారు.భారీగా తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. పదివేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



# రేణుక ఎల్లమ్మ కాళీ మాత దేవాలయంలో స్వాములకు నిత్య అన్నదానం

**నార్కట్ పల్లి, నవంబర్ 13 (ప్రజా జ్యోతి):**

నార్కట్ పల్లి మండల పరిధిలోని స్ఫూర్తి జూనియర్ కళాశాల సమీపంలో గురిజ అశోక్ స్వామి నిర్మాణం చేసిన శ్రీ రేణుక, ఎల్లమ్మ కాళీ మాత దేవాలయం, అయ్యప్ప స్వామి, ఆంజనేయస్వామి, శివ స్వాములకు దీక్ష చేపట్టిన స్వాములకు గురుజ అశోక్ స్వామి, అయ్యప్ప స్వామి గుడి చైర్మన్ బెల్లి వెంకన్న గురుస్వామి ఆధ్వర్యంలో స్వాములకు నిత్యం అన్నదాన ప్రసాదం వితరణ చేయనున్నట్లు ఆలయ వ్యవస్థాపకుడు గురజా అశోక్ స్వామి వెల్లడించారు. నీ మహోన్నత కార్యక్రమానికి దాతలు సహకారం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఉత్తరా పల్లి నరసింహచార్యులు, ఆలయ సిబ్బంది గురిజా రాములు, శ్రీకాంత్ చారి, ఉపేందర్ చారి ( చార్మి ), మహేష్, సతీష్, బండారు గణేష్, పాల్గొన్నారు.



# నగలు మాయం.. బ్యాంకు లాకర్‌లో భద్రత డొల్ల!

## -18 తులాల బంగారు ఆభరణాలు ఏమయ్యాయి?- మేనేజర్ మాట ఒకటి.. బాధితుల వాదన మరొకటి!

## - ఫోన్‌లో చెప్పిన మాటలే ఆధారమా.. బంగారం సంగతేంటి?

## - ఆడిట్‌లో బయటపడిన లాకర్ వ్యవహారం.. వృద్ధ దంపతులకు వరుస ఫోన్ కాల్స్!

## - సంతానం లేదు.. నామినీ కూడా లేరు.. ఇదే అదునుగా మారిందా?

**ఆలేరు, నవంబర్ 13 (ప్రజా జ్యోతి):**

బ్యాంకులో డబ్బులు దాచుకుంటే భద్రంగా ఉంటాయని నమ్మకం. బంగారు ఆభరణాలను బ్యాంకు లాకర్‌లో భద్రపరిస్తే ఇక ఎలాంటి భయం ఉండదని భావిస్తారు. కానీ బ్యాంకు లాకర్లలోనే బంగారం భద్రతపై అనుమానాలు తలెత్తితే ఖాతాదారుల పరిస్థితి ఏమిటి? ఆలేరులో వెలుగులోకి వచ్చిన ఓ ఘటన బ్యాంకుల భద్రతా వ్యవస్థపై పలు ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఏకంగా 18 తులాల బంగారు ఆభరణాలు కనిపించకపోవడంతో వృద్ధ దంపతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇన్నాళ్లూ భద్రంగా ఉందనుకున్న తమ జీవితకాల సంపాదన ఏమైందో తెలియక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### 2013లో లాకర్.. 18 తులాల బంగారం భద్రపరిచిన వృద్ధ దంపతులు!

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గుండ్లగూడెంకు చెందిన అంగిరేకుల కృష్ణమూర్తి, లక్ష్మీబాయి దంపతులు 2013లో ఆలేరులోని ఎస్‌బీఐ బ్యాంకు శాఖలో ఏ1/12 నంబరు లాకర్‌ను తీసుకున్నారు. అదే ఏడాది మే 22న సుమారు 18 తులాల బంగారు ఆభరణాలను అందులో భద్రపరిచారు. అప్పటి నుంచి తమ బంగారం బ్యాంకులో సురక్షితంగా ఉందని నమ్ముతూ వచ్చారు. అయితే వ్యక్తిగత కారణాలు, వృద్ధాప్యం కారణంగా కొంతకాలంగా బ్యాంకుకు వెళ్లకపోవడంతో లాకర్ వినియోగానికి సంబంధించిన వివరాలు తెరపైకి రాలేదు.

### రెండో శనివారం రాత్రి రెండుసార్లు ఫోన్

2026 అక్టోబర్ 10వ తేదీ రెండో శనివారం రోజున బ్యాంకులో తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఏ1/12 నంబరు లాకర్‌కు తాళం వేయకుండా ఉన్నట్లు గుర్తించినట్లు సమాచారం. ఈ విషయాన్ని బ్యాంకు మేనేజర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది.ఇదే క్రమంలో అదే రోజు సాయంత్రం సుమారు 7 గంటలకు, తిరిగి రాత్రి 8.45 గంటల ప్రాంతంలో బ్యాంకు అధికారులమని చెప్పుకుంటూ వృద్ధ దంపతులకు రెండుసార్లు ఫోన్ చేశారు. లాకర్‌కు సంబంధించిన విషయం మాట్లాడాలని, బ్యాంకుకు రావాలని సూచించినట్లు బాధితులు చెబుతున్నారు.అయితే రెండో శనివారం కావడంతో పాటు రాత్రి వేళల్లో ఫోన్ రావడంతో వృద్ధ దంపతులు అనుమానానికి గురయ్యారు. ఫోన్ చేసిన వ్యక్తులు బ్యాంకు అధికారులమని చెబుతూ లాకర్ వివరాలు అడగడంతో తమకు ఎలాంటి లాకర్ లేదని, బంగారం భద్రపరచలేదని సమాధానం చెప్పినట్లు బాధితులు వెల్లడిస్తున్నారు.

### ఆదివారం మరోసారి ఫోన్.. కారు పంపిస్తామంటూ ఆహ్వానం!

అక్టోబర్ 10న రెండుసార్లు ఫోన్ చేసిన బ్యాంకు అధికారులు మరుసటి రోజు కూడా వృద్ధ దంపతులను సంప్రదించారు. అక్టోబర్ 11వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో మరోసారి ఫోన్ చేసి బ్యాంకుకు రావాలని కోరినట్లు బాధితులు చెబుతున్నారు.ఆరోజు తమకు వీలు కాదని, బ్యాంకుకు రావడం సాధ్యం కాదని వృద్ధ దంపతులు సమాధానం ఇచ్చారు. దీంతో మీకు రావడం కుదరకపోతే మేమే కారు పంపిస్తామని, కారులో తీసుకొచ్చి బ్యాంకుకు తీసుకెళ్తామని అధికారులు చెప్పినట్లు బాధితులు వెల్లడిస్తున్నారు.రెండో శనివారం రాత్రి రెండుసార్లు ఫోన్ చేయడం, ఆదివారం మధ్యాహ్నం మరోసారి ఫోన్ చేసి కారు పంపిస్తామని చెప్పడం వెనుక అసలు కారణం ఏమిటి? లాకర్‌కు సంబంధించిన ఏ విషయం అంత అత్యవసరంగా మారింది? అన్న ప్రశ్నలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.

### అక్టోబర్ 12న బ్యాంకుకు వెళ్లగా.. లాకర్‌లో నగలు మాయం!

అనంతరం అక్టోబర్ 12వ తేదీ సోమవారం వృద్ధ దంపతులు బ్యాంకుకు వెళ్లారు. నిబంధనల ప్రకారం సంతకాలు తీసుకున్న



అనంతరం లాకర్‌ను తెరిచి చూడగా అందులో బంగారు ఆభరణాలు కనిపించలేదు. దీంతో ఒక్కసారిగా వారు దిగ్భ్రాంతికి గురయ్యారు. సుమారు 18 తులాల బంగారు ఆభరణాలు ఎక్కడికి వెళ్లాయో తెలియక బ్యాంకు అధికారులను ప్రశ్నించారు. ఇన్నాళ్లూ భద్రంగా ఉందని నమ్మిన తమ బంగారం కనిపించకపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

### 2018 తర్వాత లాకర్ వినియోగం లేదా?

బ్యాంకు రికార్డుల ప్రకారం 2018 డిసెంబర్ 24న చివరిసారిగా లాకర్ వినియోగించినట్లు తెలుస్తోంది. అయితే బాధితులు మాత్రం 2023లో కూడా ఒకసారి బ్యాంకుకు వచ్చి లాకర్‌లోని నగలను చూసుకున్నామని చెబుతున్నారు. అప్పట్లో లాకర్‌లో బంగారు ఆభరణాలు ఉన్నాయని వారి వాదన. కానీ బ్యాంకు రికార్డుల్లో మాత్రం 2018 తర్వాత లాకర్ వినియోగించినట్లు నమోదు కాలేదని సమాచారం.మరి 2023లో నిజంగానే లాకర్ తెరిచారా? తెరిస్తే ఆ వివరాలు బ్యాంకు రికార్డుల్లో ఎందుకు లేవు? లాకర్‌ను ఎవరు తెరిచారు? ఆ సమయంలో విధుల్లో ఉన్న సిబ్బంది ఎవరు? లాకర్‌కు తాళం వేయకుండా ఉండటానికి కారణమేంటి? అన్న ప్రశ్నలు అనేక అనుమానాలకు తావిస్తున్నాయి.

### సంతానం లేదు.. నామినీ కూడా లేరు..

### ఇదే అదునుగా మారిందా?

ఈ వ్యవహారంలో మరో కీలకమైన అంశం వెలుగులోకి వస్తోంది. బాధితులైన అంగిరేకుల కృష్ణమూర్తి, లక్ష్మీబాయి దంపతులకు సంతానం లేదని తెలుస్తోంది. దీంతో బ్యాంకు లాకర్‌కు సంబంధించి నామినీగా ఎవరి పేరునూ నమోదు చేయలేదని సమాచారం. వృద్ధాప్యంలో ఉన్న దంపతులకు సంతానం లేకపోవడం, లాకర్‌కు నామినీ లేకపోవడం, చాలాకాలంగా బ్యాంకుకు రాకపోవడం వంటి పరిస్థితులను ఎవరైనా తమకు అనుకూలంగా మార్చుకున్నారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.అయితే నామినీ లేకపోవడం వల్ల లాకర్‌లోని బంగారంపై బ్యాంకుకు యాజమాన్య హక్కులు సంక్రమించవు. ఖాతాదారుల ఆస్తి భద్రతకు సంబంధించిన బాధ్యతలను బ్యాంకు నిబంధనల ప్రకారం నిర్వర్తించాల్సి ఉంటుంది.

### మేనేజర్ మాట ఒకటి.. బాధితుల వాదన మరొకటి!

ఈ వ్యవహారంపై బ్యాంకు మేనేజర్‌ను మీడియా ప్రతినిధులు వివరణ కోరగా, సాయంత్రం 6 గంటల సమయంలో లాకర్‌కు తాళం వేయకుండా ఉన్న విషయాన్ని గుర్తించామని తెలిపారు. ఈ విషయంపై లాకర్ ఖాతాదారులైన వృద్ధ దంపతులకు ఫోన్ చేసి అడగగా, తమకు ఎలాంటి లాకర్ లేదని, బ్యాంకులో బంగారం భద్రపరచలేదని వారే స్వయంగా చెప్పారని మేనేజర్ వివరించినట్లు తెలిసింది. ఈ విషయాన్ని వారికి ఇచ్చిన నోటీసులో కూడా పేర్కొన్నామని ఆయన వెల్లడించినట్లు సమాచారం.అయితే మేనేజర్ చెబుతున్న వివరణకు, వృద్ధ దంపతులు చెబుతున్న వాదనకు మధ్య




వ్యత్యాసం కనిపిస్తోంది. రెండో శనివారం కావడంతో బ్యాంకుకు సెలవు అని, రాత్రి సమయంలో ఫోన్ రావడంతో అనుమానానికి గురయ్యామని బాధితులు చెబుతున్నారు. ఇటీవలి కాలంలో బ్యాంకు ఖాతాలు, ఓటీపీలు, వ్యక్తిగత వివరాల పేరుతో మోసాలు జరుగుతున్న నేపథ్యంలో ఎవరో మోసగాళ్లు ఫోన్ చేస్తున్నారేమోనని భావించి తమకు లాకర్ లేదని, బంగారం పెట్టలేదని చెప్పామని వివరిస్తున్నారు. మరి వృద్ధ దంపతులు ఫోన్‌లో భయంతో చెప్పిన మాటలనే ఆధారంగా తీసుకుని వారి లాకర్‌లో బంగారం లేదని బ్యాంకు అధికారులు భావించడం ఎంతవరకు సమంజసం? ఖాతాదారులు నిజంగా తమ లాకర్ లేదని చెప్పారా? లేక అనుమానాస్పద ఫోన్ కాల్‌గా భావించి అలా సమాధానం ఇచ్చారా? అన్నది నిర్ధారించాల్సిన అవసరం ఉంది.ముఖ్యంగా 2013లో లాకర్ తీసుకుని 18 తులాల బంగారం భద్రపరిచినట్లు చెబుతున్న వృద్ధ దంపతులు, 2023లో కూడా నగలు చూసుకున్నామని వాదిస్తున్నప్పుడు.. ఫోన్‌లో చేసిన ఒక్క సమాధానంతో వారి ఫిర్యాదును పక్కన పెట్టవచ్చా? లాకర్‌లో బంగారం లేదని బ్యాంకు చెబుతున్నట్లయితే అందుకు సంబంధించిన రికార్డులు ఏమిటి? లాకర్ తాళం వేయకుండా ఉండటానికి కారణమేంటి? ఆడిట్ సమయంలో గుర్తించిన పరిస్థితులపై పూర్తి వివరాలు ఎందుకు వెల్లడించడం లేదు?

### రికార్డులే అసలు నిజాన్ని తేల్చాలి!

దీర్ఘకాలంగా వినియోగించని లాకర్ల విషయంలో ఖాతాదారులను సంప్రదించడం, అవసరమైన నోటీసులు ఇవ్వడం, లాకర్ తెరిచే పరిస్థితి వస్తే నిర్దేశిత విధానాలను పాటించడం వంటి బాధ్యతలు బ్యాంకులపై ఉంటాయి. అందువల్ల ఈ వ్యవహారంలో కేవలం ఫోన్ సంభాషణను కాకుండా, లాకర్ ఒప్పందం, అద్దె చెల్లింపుల వివరాలు, లాకర్ వినియోగ రిజిస్టర్లు, తాళాల నిర్వహణ, ఆడిట్ నివేదిక, సీసీ కెమెరాల దృశ్యాలు, నోటీసుల ప్రతులు అన్నింటినీ పరిశీలించాలి. 2023లో లాకర్ తెరిచినట్లు బాధితులు చెబుతున్న విషయాన్ని ప్రత్యేకంగా విచారించాలి. అక్టోబర్ 10, 11 తేదీల్లో వచ్చిన ఫోన్ కాల్స్ వివరాలు, ఫోన్ చేసిన అధికారులు ఎవరు? ఏ కారణంతో వృద్ధ దంపతులను పదేపదే బ్యాంకుకు పిలిచారు? కారు పంపిస్తామని ఎందుకు చెప్పారు? అనే అంశాలపైనా స్పష్టత ఇవ్వాలి.

### బ్యాంకు ఉన్నతాధికారులు స్పందించాలి!

ఈ వ్యవహారంపై బ్యాంకు ఉన్నతాధికారులు తక్షణమే సమగ్ర విచారణ చేపట్టాలి. 2013 నుంచి లాకర్‌కు సంబంధించిన పూర్తి రికార్డులను పరిశీలించి, 18 తులాల బంగారు ఆభరణాలు చివరిసారిగా ఎప్పుడు లాకర్‌లో ఉన్నాయో నిర్ధారించాలి. లాకర్ భద్రతలో ఏవైనా లోపాలు జరిగాయా? నిబంధనల ప్రకారం తనిఖీలు నిర్వహించారా? బాధ్యతల్లో నిర్లక్ష్యం జరిగిందా? అన్న అంశాలను తేల్చాలి.బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడంతో పాటు బ్యాంకు మేనేజర్ వివరణలో పేర్కొన్న నోటీసు ప్రతిని, ఫోన్ కాల్స్‌కు సంబంధించిన ఆధారాలను కూడా పరిశీలించాలి.వృద్ధ దంపతులు ఫోన్‌లో ఏమన్నారు అనేదానికంటే.. వారి లాకర్‌లో ఉన్నట్లు చెబుతున్న 18 తులాల బంగారు ఆభరణాలు ఏమయ్యాయన్నదే ఇప్పుడు అసలు ప్రశ్న. మాటలతో కాదు.. రికార్డులతో నిజం బయటపెట్టాలి.ఖాతాదారుల సొత్తుకే భద్రత లేకపోతే.. బ్యాంకులపై నమ్మకం ఎలా నిలుస్తుంది.

# పాఠశాల బస్సుల భద్రతపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలి

## - వార్డు కౌన్సిలర్ సుమయ్య తబస్సుం

**భువనగిరి,నవంబర్ 13(ప్రజాజ్యోతి)**

భువనగిరి పట్టణం మరియు,పరిసర గ్రామాల్లోని ప్రైవేట్ పాఠశాలలకు చెందిన బస్సులపై,ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, విద్యార్థుల భద్రతకు భరోసా కల్పించా లని కోరుతూ,31వ వార్డు కౌన్సిలర్ సుమయ్య తబస్సుమ్ షఫీక్ అహ్మద్ జిల్లా రవాణా అధికారి (డి టి ఓ సంగ్యం నరేష్ కి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ,కొన్ని పాఠశాల బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ బాక్స్,అగ్నిమాపక పరికరాలు,అత్యవసర ద్వారాలు వంటి భద్రతా సదుపాయాల విషయంలో నిర్లక్ష్యం,వహిస్తున్నారనే ఆందోళనలు ఉన్నాయని తెలిపారు. ప్రతి పాఠశాల బస్సుకు తప్పనిసరిగా ఫిట్‌నెస్ సర్టిఫికెట్,పర్మిట్ ఇన్సూరెన్స్ వంటి పత్రాలు సక్రమంగా ఉండేలా అధికారులు తనిఖీలు నిర్వహించాలని కోరారు. అదేవిధంగా అర్హత కలిగిన డ్రైవర్లను మాత్రమే నియమించాలని, బస్సుల్లో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించు కోకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



అలాగే విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా రవాణా శాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి,నిబంధనలు ఉల్లంఘించే పాఠశాలలపై మోటారు వాహన చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్య క్రమంలో మహమ్మద్ మన్సూర్,బానోత్ సంతోష్ బానోత్ జ్యోతి, అనుషా పావని,భార్గవ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**నిర్వహించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.**

దించడం చేయాలని, తద్వారా పాదచారులకు, ఇతర వాహన దారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని పేర్కొన్నారు.

# రబీలో ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి

## - నీటి లభ్యతను బట్టి పంటల ప్రణాళిక రూపొందించాలి

## - సీఎస్ సంజయ్ జాజు



**భువనగిరి నవంబర్ 13(ప్రజాజ్యోతి న్యూస్)**

రాబోయే రబీ సీజన్‌లో ప్రాజెక్టుల్లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని పంటల సాగు చేపట్టాలని, వరి సాగుకు బదులుగా ఆరుతడి, ఉద్యాన పంటలు, ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు. శుక్రవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయం, విద్య, భూసేకరణ, వీధి కుక్కల నియంత్రణ, గ్రామీణాభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రైతులకు ప్రత్యామ్నాయ పంటల ప్రయోజనాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలపై అవగాహన కల్పించాలని, సూక్ష్మ సేద్య విధానాలను ప్రోత్సహించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లను పర్యవేక్షిస్తూ రైతులకు కనీస మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ. 500 బోనస్ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలను సిద్ధంగా ఉంచి రైతుల వివరాల నమోదు పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు 90



శాతానికి తగ్గకుండా చూడాలని, ఉపాధ్యాయుల హాజరును ఎఫ్‌ఆర్‌ఎస్ ద్వారా పర్యవేక్షించాలని తెలిపారు. పాఠశాలల్లో డిజిటల్ అభ్యసన వేదికలను వినియోగించి విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని సూచించారు. సాగునీటి ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణను వేగవంతం చేయాలని, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలు, తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.గ్రామాలు, పట్టణాల్లో వీధి కుక్కల నియంత్రణకు సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకోవాలని, విబిజీఆర్ఏఎంజీ పథకం కింద నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.అనంతరం కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ రైతులకు ఆరుతడి, ఉద్యాన పంటలు, ఆయిల్‌పామ్ సాగుపై విస్తృత అవగాహన కల్పించాలని, సూక్ష్మ సేద్య విధానాలను ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో విద్యాశాఖ అధికారి భిక్షపతి, జిల్లా వ్యవసాయ అధికారి రమణారెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి హేమలత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పొట్టెపాక రాములమ్మ మృతదేహానికి డాక్టర్ యేకుల రాజారావు ఘన నివాళులు

**దేవరకొండ, నవంబర్ 13, (ప్రజా జ్యోతి) :**

నేరేడుగొమ్ము మండలం పెద్దమునిగల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ ఎంపీటీసీ పొట్టెపాక మురళీకృష్ణ తల్లి పొట్టెపాక రాములమ్మ మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ యేకుల రాజారావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.రాములమ్మ మరణవార్త తెలుసుకున్న ఆయన గురువారం పెద్దమునిగల్ గ్రామంలోని వారి స్వగృహానికి చేరుకుని, రాములమ్మ పార్థివదేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, రాములమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.



# 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జయప్రదం చేయండి గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తీ

**భువనగిరి,నవంబర్ 13(ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి,జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 59వ జాతీయ, గ్రంథాలయ వారోత్సవాలను నేటి నుండి 14 నవంబరు,2026 నుండి 20 నవంబరు 2026 నిర్వహించనున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి.అవేస్ రహమాన్ చిస్తీ,జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంశీకృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా నిర్వహించనున్న గ్రంథాలయ వారోత్సవ కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉపాధ్యాయులు విద్యార్థులు,పాఠకులు సాహితీవేత్తలు మరియు ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ సందర్భంగా చైర్మన్ అవేస్ మాగ్లాడుతూ,గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలని,పుస్తక పఠనం ద్వారా జ్ఞానాన్ని పెంపొందిం చుకోవాలని,విద్యార్థులు మరియు యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకో వాలని వారు పిలుపు నిచ్చారు.



# ‘జయంత్ ది జింగో పిన్’ ఘన విజయం సాధించాలి

## - విద్యార్థుల ఒత్తిడిని దూరం చేసే చక్కటి సందేశాత్మక చిన్నారుల చిత్రం

## - తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కుటుంబ సమేతంగా వీక్షించాలి

## - కోదాడ పెరిక హాస్టల్ అధ్యక్షులు డా. హాసనబాద రాజేష్, ప్రధాన కార్యదర్శి సుందరి వెంకటేశ్వర్లు పిలుపు

**కోదాడ టౌన్ ,డిసెంబర్ 13 ( ప్రజా జ్యోతి ):**

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు రానున్న ‘జయంత్ ఁ ది జింగో పిన్’ చిత్రం ఘన విజయం సాధించాలని కోదాడ పెరిక హాస్టల్ అధ్యక్షులు డా. హాసనబాద రాజేష్, ప్రధాన కార్యదర్శి సుందరి వెంకటేశ్వర్లు ఆకాంక్షించారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని పెరిక హాస్టల్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

**సామాజిక బాధ్యతతో కూడిన మంచి ప్రయత్నం:**

పెరిక సామాజిక వర్గానికి చెందిన బొలిశెట్టి ప్రవీణ్ కుటుంబం నుంచి వెండితెరకు అందిస్తున్న ఈ వినూత్న ప్రయత్నం ఎంతో అభినందనీయమని వారు కొనియాడారు. బొలిశెట్టి దివ్యా ప్రవీణ్ నిర్మాతగా వ్యవహరిస్తూ, బొలిశెట్టి ప్రవీణ్ సహకారంతో రూపొందించిన ఈ సినిమా నేటి ఆధునిక సమాజంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యా ఒత్తిడులను కళ్లకు కట్టినట్లు చూపిస్తుందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య చోటుచేసుకుంటున్న సున్నితమైన పరిస్థితులు, వాటి మానసిక ప్రభావాలను ప్రతిబింబించేలా అత్యంత సందేశాత్మకంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారని పేర్కొన్నారు.

**తనికెళ్ల భరణి, మాస్టర్ జయంత్ నటన ప్రధాన ఆకర్షణ:**

ఈ చిత్రంలో విలక్షణ, సీనియర్ నటుడు తనికెళ్ల భరణితో పాటు బాల నటుడు మాస్టర్ జయంత్ తమ నటనతో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారని తెలిపారు. ఇతర నటీనటులు కూడా తమ పాత్రలకు పూర్తి న్యాయం చేశారని చెప్పారు.బలమైన కథాంశంతో, సమకాలీన సామాజిక అంశాలను స్పృశిస్తూ రూపొందిన ఈ చిత్రం ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రతిష్టాత్మక




సురేష్ ప్రొడక్షన్స్ పతాకంపై విడుదలవుతున్న ఈ సినిమాను విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తప్పనిసరిగా చూడాల్సిన అవసరముందని అన్నారు. కేవలం వినోదానికే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడే ఇలాంటి సందేశాత్మక చిత్రాలను ప్రేక్షకులు ఆదరించి, ప్రోత్సహించాలని కోరారు.నవంబర్ 14న విడుదల కానున్న ‘జయంత్ ఁ ది జింగో పిన్’ చిత్రాన్ని ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా థియేటర్లకు వెళ్లి వీక్షించి, ఘన విజయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పెరిక సంఘ నాయకులు చిత్తలూరి సత్యనారాయణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు తూణం కృష్ణ,, కందుల చంద్రశేఖర్, తీపిరిశెట్టి సుశీల రాజు, బొలిశెట్టి కృష్ణయ్య, తొగరు రమేష్, సూర్యాపేట జిల్లా పెరిక సంఘం ప్రధాన కార్యదర్శి పాయలు వెంకట్ నారాయణ,రామినేని సత్యనారాయణ, బొలిశెట్టి నాగేంద్రబాబు, కోదాడ పట్టణ అధ్యక్షులు పత్తిపాక కృష్ణ, కార్యదర్శి బుడిగం నరేష్, దొంగరి శ్రీనివాస్, పాయిలి కోటేశ్వరరావు, పత్తిపాక జనార్ధన్, బచ్చు అశోక్, ముత్తినేని కోటేశ్వరరావు, జయరామయ్య, బొలిశెట్టి వెంకటేశ్వర్లు, గుండు అనురాధ, శ్రీరామ్ రోహిణి, తీపిరిశెట్టి సుశీల, మేకల జ్యోతి, అడ్వకేట్




**బాలల దినోత్సవం సందర్భంగా**
**నవంబర్ 14న థియేటర్లలోకి**
**‘జయంత్ అండ్ ది జింగో పెన్’!**
**తప్పక చూడండి !**

దుర్గ, వనం నాగేశ్వరరావు,సాదే లక్ష్మీనారాయణ, బాదే రాము, మేకల వెంకటేశ్వర్లు, బత్తిని కృష్ణమూర్తి, తదితరులు పాల్గొని సినిమా విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# జల సంరక్షణ పై అవగాహన ర్యాలీ

## - గ్రామ సర్పంచ్ రేణుక నరసయ్య

**ఆలేరు నవంబర్ 13(ప్రజా జ్యోతి)**





వర్షపు నీటిని వృధా కాకుండా భూమిలోకి ఇంకెలా చేయడం ద్వారా భూగర్భ జలబడ్డాన్ని పెంపొందించుకోవచ్చని జల సంరక్షణపై అవగాహన ర్యాలీ శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మందనపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ సిరిమతి రేణుక నరసయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఇంటి వద్ద తప్పనిసరిగా వ్యక్తిగత ఇప్పుడు గుంతలు నిర్మించుకోవాలని ప్రతి బావి వద్ద ఫారం పండు ఏర్పాటు చేసుకోవాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. భవిష్యత్తు తరాలకు నీటి కొరత లేకుండా ప్రతి ఒక్కరూ జల సంరక్షణలో భాగస్వాములు కావాలని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శశిరేఖ సుదర్శన్, పంచాయతీ కార్యదర్శి సర్వర్ నాయక్, జిపిఓ యాదయ్య,అంగన్వాడి టీచర్ రాజమణి, ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రకళ, ఆశ వర్కర్ లక్ష్మి, వార్డు సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం సందర్భంగా శంభు లింగేశ్వర దేవస్థానం లో ప్రత్యేక పూజలు

**నార్కట్ పల్లి, నవంబర్ 13 (ప్రజా జ్యోతి):**

కోరిన కోరికలు విరధిల్లుతున్న స్వయంభు శంభు లింగేశ్వర స్వామి దేవాలయం నార్కట్ పల్లి మండలం చిన్న నారాయణపురం గ్రామంలో నిత్యం పూజలు అందుకుంటూ కోరిన కోరిక తీరుస్తూ కొలువుదీరిన స్వయంభు శంభు లింగేశ్వర స్వామి దేవస్థానానికి కార్తీక మాసం శుక్రవారం నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య సతీమణి చిరుమర్తి పార్వతమ్మ ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఆమెకి దేవస్థానం రక్షణ శాలువాలతో సన్మానించి దేవాలయ ప్రధాన అర్చకులు బై రోజు సైదాచారి శాలువాలతో సన్మానించారు.



# జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సభ్యునిగా డా. కొర్ర కిషన్ నాయక్ నియామకం

**మల్లేపల్లి, నవంబర్ 13,(ప్రజాజ్యోతి):**

సమాచార హక్కు చట్టం--2005 అమలును పర్యవేక్షించేందుకు నల్గొండ జిల్లాలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సభ్యునిగా సమాచార హక్కు కార్యకర్తల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా. కొర్ర కిషన్ నాయక్ నియమితులయ్యారు.జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ బి. చంద్రశేఖర్ ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. వివిధ రెవెన్యూ డివిజనల్ అధికారుల ప్రతిపాదనలను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం డా. కొర్ర కిషన్ నాయక్‌ను కమిటీ సభ్యునిగా నామినేట్ చేశారు.ఈ నియామకంపై పలువురు ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, సమాచార హక్కు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డా. కొర్ర కిషన్ నాయక్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం--2005ను ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. చట్టానికి సంబంధించిన సమాచార ఫలకాలను అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని కోరారు.ముఖ్యంగా చట్టంలోని నాలుగో అధ్యాయం ప్రకారం ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు స్వచ్ఛందంగా అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రభుత్వ విధివిధానాలు, అధికారుల బాధ్యతలు, ప్రజలకు అందించే సేవలు, సంక్షేమ పథకాల వివరాలు ప్రజలకు సులభంగా తెలిసేలా చర్యలు తీసుకోవాలన్నారు.సమాచారం కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని, పారదర్శక పాలనకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టంలోని నిబంధనలను కేవలం కాగితాలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు.ప్రజల్లో సమాచార హక్కు చట్టంపై మరింత అవగాహన కల్పించేందుకు తమ సంస్థ తరపున నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. తనకు జిల్లా స్థాయి సమన్వయ కమిటీలో సభ్యునిగా అవకాశం కల్పించిన జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్‌కు డా. కొర్ర కిషన్ నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# నల్లగొండలో జరిగే ఏఐకేఎస్ ఆల్ ఇండియా రైతు మహాసభలను జయప్రదం చేయాలి

## - కల్లూరి మల్లేశం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

**ఆలేరు నవంబర్ 13 (ప్రజా జ్యోతి)**

ఈ నెల 15 నుండి 18 వరకు నల్లగొండలో జరిగే అఖిల భారత కిసాన్ సభ (ఎఐకేఎస్) 36 జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు.శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో జాతీయ రైతు మహాసభలను జయప్రదం చెయ్యాలని కోరుతూ సిపిఎం ఆలేరు పట్టణ కమిటీ ఆధ్వర్యం అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ మహాసభలకు సంబందించిన గోడ పత్రికను ఆవిష్కరించరూ. అనంతరం మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించి, జస్టిస్ స్వామినాదన్ కమిషన్ సిపారసులు అమలు చేయడంలో మోడీ సర్కార్ విఫలమైందని అధికారంలోకి రాకముందు నరేంద్ర మోడీ రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత మోడీ కార్పొరేట్ అనుకూల విధానాల వల్ల రైతులు మరింత దివాలా తీసే పరిస్థితి వచ్చిందని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై దేశ వ్యాప్తంగా రైతులను సంఘటితం చేసి, సామ్రాజ్యవాదం, భూస్వామ్య విధానాలకు వ్యతిరేకంగా సాగిన చారిత్రాత్మిక పోరాటాల వారసాత్వాన్ని కొనసాగిస్తూ, రైతాంగ హక్కుల కోసం (ఎఐకేస్) నిరంతరం పోరాడుతుందని తెలిపారు. కార్పొరేట్ సంస్థలకు అనుకుంలంగా అమలు అవుతున్న ఆర్థిక విధానాలు, అసమాన మార్కెట్ వ్యవస్థ, బలహీనమైన సామాజిక భద్రత, ప్రకృతి వైపరీత్యాలు వ్యవసాయ రంగాన్ని మరింత ఇబ్బందులకు చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయంలో పెట్టుబడి ఖర్చులు రోజురోజుకు పెరుగుతునప్పటికి, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించకపోవడం వలన రైతులు మరింతగా అప్పుల ఊబిలో కూరుకుపోయారని, ఆయన అన్నారు.ఈ జాతీయ మహాసభలకు దేశం నలుమూలల నుండి దాదాపు 950 మందికి పైగా ప్రతినిధులు మరియు పరిశీలకులు నాయకులు హాజరౌతున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో కేంద్రప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై పోరాట కార్యాచరణ రూపొందించే అంశాలపై ఈ జాతీయ మహాసభల్లో సమగ్రంగా చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 15న నల్లగొండ చీ+ కాలేజ్ ఆవరణలో జరిగే బహిరంగ సభ ప్రదర్శనలో రైతులు వ్యవసాయ కూలీలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, జయప్రదం చేయాలని పిలుపునిచ్చినార. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ మోరిగాడి చంద్రశేఖర్ తాళ్లపల్లి గణేష్ వడ్డేమాన్ బాలరాజు ఘనగాని మల్లేశం డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు యాసారపు ప్రసాద్ ఇస్తారి బిక్షపతి సైదాపురం బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# మహిళా కాంగ్రెస్ ను క్షేత్రస్థాయిలో మరింత పటిష్టం చేయాలి

## – యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నాలుగవసారి నియామకమైన నీలం పద్మ

## – నియామక పత్రం అందజేసిన జాతీయ అధ్యక్షురాలు అల్కాలంబ ఎర్రబెల్లి స్వర్ణ

## – క్షేత్రస్థాయి నుంచి మహిళా కాంగ్రెస్ ను బలోపేతం చేయాలి

## – మహిలళా సమస్యలపై నిరంతరం పోరాడాలి అల్కలాంబ

**ఆలేరు నవంబర్ 13 (ప్రజా జ్యోతి)**

మహిళా కాంగ్రెస్ ను క్షేత్రస్థాయి నుంచి మరింత పటిష్టం చేస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకోవాలని మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు అల్కాలంబ పిలుపునిచ్చారు మహిళలను రాజకీయంగా చైతన్య వంతులను చేయడంతో పాటు పార్టీ కార్యక్రమాల్లో వారి భాగస్వామ్యాన్ని పెంపొందించాలని సూచించారు. ఈ నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నాలుగవసారి అవకాశం కల్పించారు హైదరా బాదులోని గాంధీభవన్లో నిర్వహించిన స్టేట్ ఎగ్జిక్యూటివ్ కార్యక్రమంలో పద్మకు జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తూ జాతీయ అధ్యక్షురాలు అల్కాలంబ ఎర్రబెల్లి స్వర్ణ నియామక పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి కమలాక్షి రాజన్న తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రవెల్లి స్వర్ణ మయూరి సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్కాలంబ మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్కు గ్రామ డివిజన్ స్థాయిలో పటిష్టమైన నాయకత్వం అవసరమని పేర్కొన్నారు మహిళా కార్యకర్తలను ఏకతాటిపైకి తీసుకు వచ్చి పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను మహిళలకు వివరించడంతోపాటు వారి సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర



పోషించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ ను మరింత క్రియాశీలకంగా తీర్చిదిద్దడంలో నీలం పద్మ తన నాయకత్వ పటిష్టతను నిరూపించుకోవాలని ఆకాంక్షించారు. మహిళా కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటూ పార్టీ అప్పగించే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. నాలుగో సారి జిల్లా అధ్యక్షురాలు బాధ్యతలు చేపట్టిన నీలం పద్మ మాట్లాడుతూ ఎక్స్ జెడ్పిటిసి గా శిశు సంక్షేమ శాఖ ఉమ్మడి నల్గొండ జిల్లా చైర్ పర్సన్ గా. ఉమ్మడి తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలుగా తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ కోఆర్డినేటర్ గా పనిచేశాను.తనపై విశ్వాసం ఉంచి మరోసారి బాధ్యతలను



అప్పగించిన అల్కాలంబ గారికి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి. ఎర్రబెల్లి స్వర్ణక్క కి పిసిసి అధ్యక్షులు మహేష్ అన్న గారికి. ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలన్న కి. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు పార్టీ బలోపేతం లక్ష్యంగా మహిళా కార్యకర్తలకు మరింత సంఘటితం చేస్తానని జిల్లా వ్యాప్తంగా మహిళ కాంగ్రెస్కు కొత్త ఉత్సాహాన్ని తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. మహిళల హక్కుల పరిరక్షణ సమస్యల పరిష్కారం రాజకీయ ప్రాతినిధ్యం పెంచేందుకు నిరంతరం కృషి చేస్తానని నీలం పద్మ స్పష్టం చేశారు.

## కల్యాణలక్ష్మి చెక్కు అందజేత

**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి):**

మండలంలోని వంకమామిడి గ్రామానికి చెందిన సుంకరి శివాని (తండ్రి జంగయ్య)కు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.1,00,116 కల్యాణలక్ష్మి చెక్కును గ్రామ సర్పంచ్ మచ్చ శ్రీనివాస్, అధికారులు, నాయకులు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకం ద్వారా అందిస్తున్న ఆర్థిక సాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ సుధాకర్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉప్పునూతల వెంకటేష్, ఉపాధ్యక్షుడు కాసుల బాలకృష్ణ, మునుకుంట్ల ధనరాజ్, యాదయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ గ్రామ సర్పంచ్ మంత్రి లత స్వామి

**ఆలేరు నవంబర్ 13 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం తే ర్యాల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం గ్రామ సర్పంచ్ మంత్రి లతా స్వామి నిర్వహించగా లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాజా మోహన్ , జిపిఓ మహేష్, పంచాయతీ కార్యదర్శి రాజు, నాయకులు కంచర్ల శ్రీకాంత్ భూపాల్ రెడ్డి, వార్డు సభ్యులు సక్కుబాయి ,శ్రీను, రజిత కనకరాజు రమ్య తదితరులు పాల్గొన్నారు.




## కేతావత్ అమర్ సింగ్ నూతన గృహ ప్రవేశ వేడుకకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన వడ్డ రమేష్

**దేవరకొండ, నవంబర్ 13, (ప్రజా జ్యోతి) :**

నేరేడుగొమ్మ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కేతావత్ అమర్ సింగ్ హైదరాబాద్లోని తుర్కయంజాల్లో నూతనంగా నిర్మించుకున్న ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి బీఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకుడు వడ్డ రమేష్ హాజరై అమర్ సింగ్ కుటుంబ సభ్యులను ఆత్మీయంగా అభినందించి, నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన గృహంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేరేడుగొమ్మ మండల అధ్యక్షులు లోకసాని తిరుపతన్న, కేతావత్ పుల్ సింగ్ నాయక్, నేనావత్ నరసింహ నాయక్ తదితరులు పాల్గొని అమర్ సింగ్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.




# ఆర్టీఐ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా బైరు సైదులు గౌడ్ నియామకం..

- ప్రభుత్వ శాఖల్లో సమాచార హక్కు చట్టం అమలుకు కృషి చేయాలి...
- జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్- పదేళ్ల సేవలకు గుర్తింపుగా ఆర్టీఐ కమిటీలో అవకాశం..
- ఆర్టీఐ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తా..- ప్రజలకు, అధికారులకు వారధిగా ఉంటా..
- మానీటరింగ్ కమిటీ సభ్యులు బైరు సైదులు గౌడ్









**నల్గొండ, నవంబర్ 13 (ప్రజాజ్యోతి):**

నల్గొండ జిల్లా ఆర్టీఐ (సమాచార హక్కు) మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా నల్గొండ పట్టణానికి చెందిన బైరు సైదులు గౌడ్ నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ నియామక ఉత్తర్వులు జారీ చేయగా, శుక్రవారం కలెక్టర్ చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో సమాచార హక్కు చట్టం – 2005 సమర్థవంతంగా అమలయ్యేలా కమిటీ సభ్యుడు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ అధికారులు, ప్రజా సమాచార అధికారులు, సహాయ ప్రజా సమాచార అధికారులకు చట్టంపై అవగాహన కల్పిస్తూ, సందేహాలను నివృత్తి చేయాలని తెలిపారు. సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకునే పౌరులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా బైరు సైదులు గౌడ్ మాట్లాడుతూ.. గత పదేళ్లుగా సమాచార హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో నల్గొండ జిల్లాలో సమాచార హక్కు చట్టం అమలు, ప్రజల్లో అవగాహన కల్పన కోసం చేసిన సేవలను గుర్తించి ఈ బాధ్యత అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా రెవెన్యూ అధికారి దశరథ్, ఆర్డీఓ అశోక్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వ అధికారులకు, సామాన్య ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు పారదర్శకమైన పాలన అందేలా నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఆర్టీఐ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, సమాచారాన్ని పొందడంలో ఎదురయ్యే ఇబ్బందులను పరిష్కరించేందుకు తన వంతు సహకారం అందిస్తానన్నారు.తన నియామకానికి సహకరించిన సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ యర్రమాద కృష్ణారెడ్డి, మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కాచం సత్యనారాయణ, దయాకర్ రావు, మారం గోనారెడ్డి, కోటగిరి ధైవాధీనం, గందమళ్ళ జయంత్, గాదె వినోద్ రెడ్డి, యర్రమాద హేమలత, బోగరి రామకృష్ణ, యాళ్ల చంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్రం శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సమాచార హక్కు వికాస సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్రం శ్రీనివాస్, కర్నాటి యాదగిరి, కార్యదర్శి తుంగతుర్తి రామకృష్ణ, గంటేకంపు గణేష్, బీమనపల్లి నగేష్, అదిమల్ల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నిమోనియాపై అవగాహన

**నూతనకల్.. నవంబర్ 13 (ప్రజాజ్యోతి):**





నిమోనియాపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ కీసర ఆశ్రిత రెడ్డి అన్నారు.. శుక్రవారం మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ నిమోనియా దినోత్సవం సందర్భంగా చిన్న పిల్లల తల్లిదండ్రులకు నిమోనియా వ్యాధిపై అవగాహన కల్పించి మాట్లాడుతూ.. చిన్న పిల్లలకు సరైన టైంలో సరైన వ్యాక్సినేషన్ వేయించాలని ఆరు నెలల చిన్నపిల్లలకు తల్లిపాలు మాత్రమే తాగించాలని వారికి సూచించారు.. చలికాలం చిన్న పిల్లలు నిమోనియా వ్యాధి బారిన పడే అవకాశం ఎక్కువ ఉండడంతో చిన్న పిల్లల తల్లిదండ్రులు వారి పట్ల జాగ్రత్త వహించాలని పిల్లలు ఆహారం తీసుకునే ముందు పరిశుభ్రత పాటించే విధంగా చూడాలని వారికి తెలిపారు.. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ ఉపసర్పంచ్ నాగం సరితా సుధీర్ రెడ్డి చరణ్ నాయక్ రఫీ యా రహిమ నాగలక్ష్మి సరిత రజిత సంతోష రేణుక తదితరులు పాల్గొన్నారు..

# హోరాహోరీగా క్రీడా పోటీలు.. విద్యార్థుల్లో ఉత్సాహం

**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి):**

మండలంలోని జూలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భరత్ భూషణ్ అగర్వాల్ మెమోరియల్ మండలస్థాయి క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా రాహుల్ అగర్వాల్ హాజరయ్యారు. మండలంలోని ఎనిమిది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, చెస్, క్యారమ్స్ తదితర క్రీడల్లో పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు క్రీడాస్ఫూర్తి, పట్టుదల, ఐక్యతను పెంపొందించేందుకు ఈ పోటీలు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమానికి పొలిశెట్టి రమేష్ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఈ.పి. ప్రభాకర్, గ్రామ సర్పంచ్ కాసుల అంజయ్య, ఉపసర్పంచ్ దాసరి నర్సింహ, జెల్ల వెంకటేశం, దిండు శశాంక్‌తో పాటు మండలంలోని అన్ని పాఠశాలల పీఈటీలు పాల్గొన్నారు.





# పిల్లల సమస్యల పరిష్కారానికి 16న పిల్లల ప్రజావాణి

## విద్యార్థులు తమ సమస్యలను నేరుగా అధికారులకు తెలియజేయవచ్చు

**భువనగిరి నవంబర్ 13(ప్రజా జ్యోతి న్యూస్):**

పిల్లల హక్కుల పరిరక్షణతో పాటు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 16న పిల్లల ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా మహిళా, శిశు, వికలాంగుల సంక్షేమ శాఖ ఇన్‌చార్జి అధికారి శ్రీనివాస్ తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చన్నారు.పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు, మౌలిక సదుపాయాల కొరత, ఉపాధ్యాయుల సమస్యలు, బాల కార్మికత్వం, బాల్యవివాహాలు, బాలలపై వేధింపులు, వివక్ష తదితర సమస్యలను ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. విద్యార్థులు తమ సమస్యలను రాతపూర్వకంగా రాసి కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసే ప్రత్యేక ఫిర్యాదుల కేంద్రంలో అందజేయాలని సూచించారు.పిల్లలు నిర్భయంగా తమ సమస్యలను తెలియజేయాలని, అందిన ఫిర్యాదులను పరిశీలించి సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పొట్టెపాక రాములమ్మ మృతదేహానికి ఘనంగా నివాళులర్పించిన డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దిమడుగు రామస్వామి

**దేవరకొండ, నవంబర్ 13,(ప్రజా జ్యోతి) :**

కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన కాంగ్రెస్ నాయకులు దేవరకొండ, నవంబర్ 13:నేరేడుగొమ్ము మండలం పెద్దమునిగల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ ఎంపీటీసీ, ఐఎన్ టియుసి నియోజకవర్గ అధ్యక్షుడు పొట్టెపాక మురళీకృష్ణ తల్లి పొట్టెపాక రాములమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దిమడుగు రామస్వామి, కాంగ్రెస్ నాయకులు యేకుల వెంకటయ్య, ఎర్ర కృష్ణ జాంభవ్, వివిఆర్ తదితరులు శుక్రవారం ఆమె స్వగృహానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా రాములమ్మ పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పొట్టెపాక మురళీకృష్ణతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని ఆకాంక్షించారు. రాములమ్మ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.




## రీసర్వేకు సహకరించాలి: తహసిల్దార్

**నూతనకల్.. నవంబర్ 13 (ప్రజాజ్యోతి):**

రీ సర్వేకు రైతులు సహకరించాలని తాసిల్దార్ శ్రీనివాసరావు అన్నారు.. శుక్రవారం మండల పరిధిలోని దిర్శన పల్లి గ్రామంలో నిర్వహిస్తున్న రిసర్వే ను వారు పరిశీలించి మాట్లాడుతూ.. సర్వే సమయంలో రైతుల తమ భూముల వద్ద అందుబాటులో ఉండి తమ ఆధీనంలో ఉన్న భూమి హద్దులు చూపించాలని కోరారు.. మండలంలో గుండ్ల సింగారం మేడిగూడ రీసర్వే పూర్తి అయినదని భూభారతి చట్టం ప్రకారం రికార్డులను సవరించవలసి ఉన్నదని తెలిపారు.. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు మండలంలో 22 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని అందులో దాదాపు 40 శాతం వరకు ధాన్యపు రాశులు వచ్చినదని ఐకెపి సిబ్బంది రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా కొనుగోలుకు సిద్ధం చేయాలని వారికి సూచించారు.. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



# ఘనంగా నాగుల చవితి వేడుకలు

## శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 13(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల రామలింగేశ్వర సహిత త్రిశక్తి అయ్యప్ప ఆంజనేయస్వామి వారి దేవాలయంలో శుక్రవారం నాగుల చవితి సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి అత్యంత వైభవంగా ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి మహాద్రవ్యాభిషేకం నిర్వహించడంతో పాటు మల్లెలతో ప్రత్యేక అలంకరణ చేశారు.చలివిడి, పానకం, చిమ్మిలి, కట్టె పొంగలి నైవేద్యాలు సమర్పించి భక్తులకు అందజేశారు.ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు రెంటాల సతీష్ శర్మ మాట్లాడుతూ కార్తీక శుద్ధ చవితి నాడు జరుపుకునే నాగుల చవితి పర్వదినాన సర్పరూపంలో ఉన్న శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆరాధనకు అత్యంత విశిష్టమైందని తెలిపారు.స్వామివారికి విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు.సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని నిష్టతో ఆరాధించడం వల్ల అనేక దోషాలు తొలగిపోవడంతో పాటు సంతాన భాగ్యం, ధైర్యం, జ్ఞానం కలుగుతాయని అన్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అనంతుల గణేష్ రామలింగయ్య, ధర్మకర్తలు అనంతుల సూర్యనారాయణ,అనంతుల దుర్గాప్రసాద్, అనంతుల శ్రీనివాస్, డాక్టర్ అనంతుల అనూష, రాజయ్య, వాసుదేవరావు, వెంకన్న, ప్రభాకర్, కృష్ణ, ఉపేందర్ రావు, సత్యంబాబు, తోట శ్యామ్ ప్రసాద్, శంకర్, అర్చకులు దుర్గాప్రసాద్ శర్మ, భక్తులు పాల్గొన్నారు.



# పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

## కనీస వేతనం రూ.30 వేలకు పెంచాలి -- బెల్లంకొండ సత్యనారాయణ

**నడిగూడెం, నవంబర్13, ప్రజా జ్యోతి:**



గ్రామపంచాయతీ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈనెల 15వ తేదీన నల్లగొండ పట్టణంలో నిర్వహించనున్న అఖిల భారత రైతు సంఘం బహిరంగ సభను జయప్రదం చేయాలని మండలంలో ప్రచారం నిర్వహిస్తున్న సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బందితో ఆయన మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేయాలని, పీఆర్సీ పరిధిలోకి తీసుకువచ్చి కనీస వేతనాన్ని రూ.30 వేలకు పెంచాలని, డీఏ వర్తింపజేయాలని కోరారు. జీవో నంబర్ 51ను సవరించి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని డిమాండ్ చేశారు. గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలను నేరుగా సిబ్బంది వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని, కార్మికులను అక్రమంగా విధుల నుంచి తొలగిస్తున్న సర్పంచులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.పంచాయతీ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించి, వారి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంపత్, పిచ్చయ్య, తిరుపయ్య, నాగభూషణం, వెంకన్న, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# 112 కిలోల గంజాయి పట్టివేత..ఇద్దరి అరెస్ట్

## - ఒడిశా నుంచి మహారాష్ట్రకు అక్రమ రవాణా..రూ.25 లక్షల విలువైన గంజాయి స్వాధీనం

## పోలీసుల తనిఖీల నుంచి తప్పించుకునేందుకు ఎస్కార్ట్‌గా మరో కారు..

## - పరారైన ఐదుగురిలో ఇద్దరు చిక్కారు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 13(ప్రజా జ్యోతి):**

గంజాయి అక్రమ రవాణాపై సూర్యాపేట పోలీసులు ఉక్కుపాదం మోపారు.ఒడిశా నుంచి మహారాష్ట్రకు ఇన్నోవా కారులో అక్రమంగా తరలిస్తున్న 112 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని,ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు.పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.25 లక్షలు ఉంటుందని జిల్లా ఎస్పీ కె.నరసింహ వెల్లడించారు.ఈ కేసులో మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారని, వారి కోసం ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నట్లు తెలిపారు.శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్పీ కేసు వివరాలు వెల్లడించారు.మహారాష్ట్రకు చెందిన ఐదుగురు వ్యక్తులు సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో గంజాయి అక్రమ రవాణాకు పథకం రచించారు. ఒక్కొక్కరు రూ.50 వేల చొప్పున పెట్టుబడి పెట్టి ఒడిశాలోని జగన్నాథపురి ప్రాంతానికి వెళ్లి గుర్తుతెలియని వ్యక్తుల వద్ద కిలో రూ.2 వేల చొప్పున 112 కిలోల గంజాయిని రూ.2.24 లక్షలకు కొనుగోలు చేశారు. అనంతరం 41 ప్యాకెట్లుగా తయారుచేసి ఇన్నోవా కారులో నింపి మహారాష్ట్రకు బయలుదేరారు.పోలీసుల తనిఖీల నుంచి తప్పించుకునేందుకు మరో ఎర్టిగా కారును ఎస్కార్ట్‌గా ముందు నడుపుతూ, పోలీసుల కదలికలను గమనించి వెనుక వస్తున్న ఇన్నోవా వాహనానికి సమాచారం అందించేవారు. ఈ క్రమంలో నవంబర్ 7న సూర్యాపేట పట్టణ శివారులోని ఎన్‌హెచ్-65పై పద్మావతి ఫంక్షన్ హాల్ సమీపంలో ఇన్నోవా కారు బ్రేక్‌డౌన్ అయింది. దీంతో వాహనాన్ని అక్కడే వదిలేసి నిందితులు పరారయ్యారు.అనుమానాస్పదంగా కారు నిలిపి ఉన్నట్లు సమాచారం అందడంతో సూర్యాపేట రెండో పట్టణ పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఎస్సైలు కె. గోపికృష్ణ, బి. రామచంద్రం



సిబ్బందితో కలిసి వాహనాన్ని పరిశీలించగా 41 ప్యాకెట్లలో 112 కిలోల గంజాయి బయటపడింది. దీంతో పంచుల సమక్షంలో గంజాయితో పాటు ఇన్నోవా కారును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా వాహనాన్ని తిరిగి తీసుకెళ్లేందుకు నవంబర్ 12న సూర్యాపేటకు వచ్చిన ఇద్దరు నిందితులను పోలీసులు గుర్తించి అరెస్ట్ చేశారు.

**అరెస్టయిన నిందితులు వీరే**

మహారాష్ట్రలోని బీడ్ జిల్లాకు చెందిన ఆకాష్ విజయ్ దాబేకర్ (23), బుల్దానా జిల్లాకు చెందిన ఆకాష్ దిలీప్ మోరే (32)లను అరెస్ట్ చేసినట్లు ఎస్పీ తెలిపారు. వీరి వద్ద నుంచి మూడు సెల్‌ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. నిందితులను న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించగా,పరారీలో ఉన్న మరో ముగ్గురి కోసం గాలింపు కొనసాగుతోంది.

**మాదకద్రవ్యాలపై కఠిన చర్యలు**



గంజాయి అక్రమ రవాణా,విక్రయాలపై జిల్లా పోలీసులు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారని ఎస్పీ తెలిపారు. యువత భవిష్యత్తును నాశనం చేసే మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలను ఏమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. గంజాయి రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**పోలీసు సిబ్బందికి అభినందనలు**

ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన పట్టణ సీఐ వెంకటయ్య, రెండో పట్టణ ఎస్సైలు కె. గోపికృష్ణ, రామచందర్, హెడ్ కానిస్టేబుల్ శ్రీరాములు, కానిస్టేబుళ్లు కొండా రమేష్,ఎన్.నవీన్‌లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సమావేశంలో కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, సీఐ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసంలో ఆలయంలో ప్రత్యేక పూజలు..

# ఆధ్యాత్మిక కార్యక్రమాలు

## - నవంబర్ 9 నుంచి డిసెంబర్

## 9 వరకు నెల రోజుల పాటు ఉత్సవాలు

## - నవంబర్ 24న కార్తీక పౌర్ణమి వేడుకలు

## ..జ్వాలాతోరణం,దీపోత్సవం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 13(ప్రజా జ్యోతి):**

కార్తీక మాసాన్ని పురస్కరించుకొని శ్రీరామలింగేశ్వర స్వామి సహిత అయ్యప్ప, ఆంజనేయస్వామి దేవాలయంలో నెల రోజుల పాటు ప్రత్యేక పూజలు,అభిషేకాలు,ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.నవంబర్ 9 నుంచి డిసెంబర్ 9 వరకు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.కార్తీక మాస ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా నవంబర్ 9న సోమవారం ప్రదోషకాల అభిషేకం, ఆకాశదీపం కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. నవంబర్ 16న 108 రకాల ద్రవ్యాలతో అభిషేకం, ప్రత్యేక అలంకరణ, నవంబర్ 23న సోమవారం పార్వతీ అమ్మవారికి కుంకుమతో అభిషేకం, ప్రత్యేక అలంకరణ నిర్వహించనున్నారు. నవంబర్ 30న మహా పంచామృతాభిషేకం, డిసెంబర్ 7న మహా భస్మాభిషేకం (500 కిలోల విభూతితో) ప్రత్యేక అలంకరణ కార్యక్రమాలు చేపట్టనున్నారు.నవంబర్ 24న మంగళవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు నిర్వహించనున్నారు. సాయంత్రం 6 గంటలకు జ్వాలాతోరణం,రాత్రి 7 గంటలకు దీపోత్సవం,జ్యోతిర్లింగార్చన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.అలాగే నవంబర్ 18 నుంచి డిసెంబర్ 31 వరకు ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు




తెలిపారు.కార్తీక మాసంలో 30 రోజుల పాటు అభిషేక కార్యక్రమాల్లో పాల్గొనే భక్తులకు రూ.1,116 రుసుముగా నిర్ణయించినట్లు పోస్టర్‌లో పేర్కొన్నారు.కార్తీక మాసం సందర్భంగా నిర్వహించే ఈ ప్రత్యేక పూజలు, అభిషేకాలు, దీపోత్సవ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు.ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్ అనంతుల గణేష్,రామలింగయ్య,ధర్మకర్తలు సూర్యనారాయణ, సందీప్, దుర్గాప్రసాద్, శ్రీనివాస్ ఈ కార్యక్రమాలను ఆలయ వ్యవస్థాపకులు శ్రీశ్రీ అనంతుల రామలింగయ్య,సాలమ్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

# ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భరోసా

## - నవంబర్ 19న రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

## - 18 నుంచి 59 ఏళ్ల వయస్సు గల కుటుంబ సంపాదన సభ్యుడికి బీమా రక్షణ

## - దరఖాస్తులు,నామినీ వివరాల నమోదులో నిర్లక్ష్యం వద్దు





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 13(ప్రజా జ్యోతి):**

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.కులం, మతం,ఆదాయంతో సంబంధం లేకుండా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఈ పథకం ద్వారా బీమా భద్రత కల్పించనున్నట్లు వెల్లడించారు.నవంబర్ 19న మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక జిల్లాలో ఈ పథకాన్ని ప్రారంభించనున్నారని,అదే రోజు రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి తీసుకురానున్నట్లు తెలిపారు.శుక్రవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు, ఆర్థిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పథకం అమలు, దరఖాస్తుల స్వీకరణ, నామినీల నమోదు, ప్రజల్లో అవగాహన కల్పించడం వంటి అంశాలపై దిశానిర్దేశం చేశారు.సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఐడీఓసీ నుంచి ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, దేశంలోనే వినూత్నంగా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా రక్షణ కల్పించాలనే సంకల్పంతో ఈ పథకాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఇప్పటివరకు జీవిత బీమా పథకాలు నిర్దిష్ట వర్గాలకే పరిమితమయ్యాయని, తమ ప్రభుత్వం మాత్రం ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు.

### ప్రతి ఇంటికీ పథకంపై అవగాహన కల్పించాలి

నవంబర్ 14 నుంచి పథకంపై రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులకు సూచించారు.నవంబర్ 18న ప్రతి గ్రామంలో టాంటాం ద్వారా ప్రచారం చేపట్టి పథకం ఉద్దేశం, ప్రయోజనాలు,దరఖాస్తుల స్వీకరణ వివరాలను ప్రజలకు తెలియజేయాలన్నారు.నవంబర్ 19న ప్రతి గ్రామం, పట్టణంలోని వార్డుల్లో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశించారు.కుటుంబ పెద్ద సూచించిన వ్యక్తిని ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మందిని నామినీలుగా ప్రతిపాదించే అవకాశం ఉంటుందని తెలిపారు. పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి కుటుంబానికి పథకం సమాచారం చేరేలా చూడాలన్నారు. అర్హులైన ఏ కుటుంబం కూడా ఈ పథకం గురించి తెలియక లబ్ధి పొందకుండా మిగిలిపోకూడదని స్పష్టం చేశారు.

### దరఖాస్తుల డిజిటలైజేషన్ పక్కాగా జరగాలి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు మాట్లాడుతూ, 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల కుటుంబ సంపాదన సభ్యుడికి రూ. 5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించేలా వివరాలు సేకరించాలని సూచించారు.వయస్సు నిర్ధారణకు ఆధార్ కార్డులో నమోదైన పుట్టిన తేదీని ప్రామాణికంగా తీసుకోవాలన్నారు.బీమా పొందే వ్యక్తి పేరు, తండ్రి లేదా భర్త పేరు, లింగం, ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, కుటుంబ సభ్యుల వివరాలు, నామినీ వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు.ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలను ప్రతిపాదిస్తే వారి వాటాలను స్పష్టంగా పేర్కొనాలని, నామినీ మైనర్ అయితే గార్డియన్ వివరాలను కూడా నమోదు చేయాలని సూచించారు.పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తులపై దరఖాస్తుదారుడి సంతకంతో పాటు సంబంధిత ధ్రువీకరణ అధికారి సంతకం ఉండాలని తెలిపారు. సంతకం చేసిన దరఖాస్తులను స్కాన్ చేసి డిజిటల్ విధానంలో బీమా సంస్థకు పంపించాలని, అసలు దరఖాస్తులను జిల్లా స్థాయిలో భద్రపరచాలని ఆదేశించారు.వచ్చే 15 నుంచి 20 రోజుల పాటు యుద్ధప్రాతిపదికన ప్రతి కుటుంబం నుంచి దరఖాస్తులు, నామినీ వివరాలు సేకరించి డిజిటల్ విధానంలో నమోదు చేయాలని సూచించారు. బీమా పొందిన వ్యక్తి మరణించిన సందర్భంలో నామినీకి రూ. 5 లక్షల పరిహారం అందేలా క్లెయిమ్‌ల పరిశీలన, ధ్రువీకరణకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోలు, సంబంధిత జిల్లా అధికారులు సమన్వయంతో క్లెయిమ్‌లను పరిశీలించాలని, పట్టణ ప్రాంతాల్లో వార్డు అధికారులు, మున్సిపల్ కమిషనర్లు సంబంధిత అధికారులతో కలిసి ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ బి.హరి సింగ్, డీఆర్డీఓ సన్యాసయ్య, డీపీఓ యాదగిరి, సీపీఓ కిషన్, డిప్యూటీ సీఈవో మహాలక్ష్మి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# లక్ష ఎకరాల్లో పంటల మార్పిడికి కార్యాచరణ

## - ప్రతి క్లస్టర్‌కు సమగ్ర ప్రణాళిక..రైతుల వద్దకే వెళ్లి అవగాహన కల్పించాలి

## - రైతుల విజయగాథలతో ప్రత్యేక యూట్యూబ్ ఛానల్..నెల రోజుల పాటు విస్తృత ప్రచారం

**సూర్యాపేట కలెక్టరేట్ నవంబర్ 13(ప్రజా జ్యోతి):**

వ్యవసాయ రంగంలో పంటల మార్పిడిని ప్రోత్సహించి రైతులకు అధిక ఆదాయం వచ్చేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.యాసంగి 2026-27 సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఏఈఓ క్లస్టర్ పరిధిలో సాగుకు అనువైన పంటలు, రకాలు, సాగునీటి వనరులు, పెట్టుబడి వ్యయం, మార్కెటింగ్ అవకాశాలను పరిగణనలోకి తీసుకొని ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.అవసరమైతే లక్ష ఎకరాల్లో పంటల మార్పిడి చేపట్టేలా లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని పేర్కొన్నారు.ఇప్పటికే రూపొందించిన క్లస్టర్ వారీ పంటల వైవిధ్యీకరణ నివేదిక ఆధారంగా మండల, జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రాంతాల వారీగా అనువైన పంటలను గుర్తించి రైతులను ప్రోత్సహించాలని చెప్పారు. విబీజీ రాంజీ పథకం, సూక్ష్మ సేద్య పథకాలను పంటల మార్పిడితో అనుసంధానం చేయాలని సూచించారు. ఏ పంటకు ఎంత పెట్టుబడి అవసరం, ఎంత ఆదాయం వచ్చే అవకాశం ఉందనే వివరాలతో పంటల సూచిక జాబితా, రైతులకు పంపిణీ చేసేందుకు ప్రత్యేక హ్యాండ్‌బుక్ రూపొందించాలని ఆదేశించారు.

### రైతుల వద్దకే వెళ్లి ప్రచారం చేయాలి

పంటల మార్పిడిపై కేవలం వాట్సాప్ సందేశాలు, సమావేశాలకే పరిమితం కాకుండా అధికారులు నేరుగా రైతుల వద్దకు వెళ్లి అవగాహన కల్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.గతంలో సూచించిన విధంగా ప్రతి అధికారి కనీసం పది మంది రైతులను కలవాలని, ఈసారి రైతుల ఎంపిక నుంచి క్షేత్రస్థాయి పర్యటనల వరకు నిర్దిష్ట కార్యాచరణతో ముందుకు సాగాలని ఆదేశించారు.పంటల మార్పిడిపై నెల రోజుల పాటు ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహించాలని, పత్రికలు, ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యానవన, విబీజీ రాంజీ విభాగాలకు చెందిన ముగ్గురు లేదా నలుగురు సభ్యులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి ప్రచార సామగ్రి, అవగాహన వీడియోలు రూపొందించాలని చెప్పారు.

### రైతుల విజయగాథలకు ప్రత్యేక యూట్యూబ్ ఛానల్



ప్రతి ఏఈఓ క్లస్టర్ పరిధిలో పంటల మార్పిడితో విజయాలు సాధించిన ఇద్దరు నుంచి ఐదుగురు రైతులను గుర్తించి వారి వివరాలు సేకరించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు అనుసరిస్తున్న సాగు విధానం, పెట్టుబడి, దిగుబడి, ఆదాయం తదితర వివరాలతో గూగుల్ షీట్, గూగుల్ ఫారం రూపొందించాలని సూచించారు.రైతుల విజయగాథలను ప్రజలకు చేరువ చేసేందుకు ప్రత్యేక యూట్యూబ్ ఛానల్ ఏర్పాటు చేయాలని తెలిపారు. వ్యవసాయ అధికారులు, ఏఈఓలు, క్షేత్రస్థాయి సిబ్బంది రైతుల వద్దకు వెళ్లి వారి అనుభవాలు, విజయాలను వీడియోల రూపంలో చిత్రీకరించాలని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానం ఉన్న సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి మూడు, నాలుగు రోజుల్లో ఛానల్‌ను అందుబాటులోకి తీసుకురావాలని, వీడియోలను వాట్సాప్ ద్వారా కూడా విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు.

### విద్యాశాఖపై సమగ్ర సమీక్ష

విద్యాశాఖ పరిధిలోని ప్రాథమిక, ఉన్నత, ఇంటర్మీడియట్, కళాశాల, పాలిటెక్నిక్ విద్యతో పాటు ప్రభుత్వ వైద్య కళాశాల తదితర విద్యాసంస్థల పనితీరుపై ప్రత్యేక సమీక్ష నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. వచ్చే మంగళవారం మధ్యాహ్నం నిర్వహించే సమీక్షలో మొదటి రెండు గంటలు పాఠశాల విద్య, అనంతరం ఇంటర్మీడియట్, ఉన్నత విద్యాశాఖల అంశాలపై చర్చించాలని తెలిపారు.రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లలో నాణ్యమైన విద్య అందించేందుకు గతంలో ఇచ్చిన సూచనలు, జారీ చేసిన ఉత్తర్వుల అమలుపై నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ప్రతి జిల్లా శాఖాధికారి వారానికి ఒకసారి తన శాఖ పనితీరుపై సమీక్ష నిర్వహించాలని, సమీక్షలు



కేవలం వాట్సాప్ సందేశాలకే పరిమితం కాకుండా రాతపూర్వక సూచనలు, పురోగతి నివేదికలతో జరగాలని స్పష్టం చేశారు.

### యూనిఫామ్‌ల పంపిణీలో నాణ్యతకు ప్రాధాన్యత

విద్యార్థులకు యూనిఫామ్‌లు, ఇతర సదుపాయాల పంపిణీలో ఎలాంటి లోపాలు ఉండకూడదని కలెక్టర్ ఆదేశించారు. దుస్తుల సరఫరా, కుట్టు పనులు, విద్యార్థుల కొలతల్లో తేడాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిన్నారులకు పెద్ద సైజు, పెద్ద విద్యార్థులకు చిన్న సైజు దుస్తులు అందకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని చెప్పారు. సమస్యలను ఒకరిపై మరొకరు నెట్టకుండా సమన్వయంతో పరిష్కరించాలని, యూనిఫామ్‌ల పంపిణీపై ప్రత్యేక సమావేశం నిర్వహించాలని ఆదేశించారు.

### పశుసంవర్ధక శాఖకు దిశానిర్దేశం

పశుసంవర్ధక శాఖకు సంబంధించి గతంలో ఇచ్చిన ఆదేశాలను వెంటనే అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. యానిమల్ వెల్ఫేర్ కంట్రోల్ సెంటర్‌కు సంబంధించిన అంశాలకు ప్రాధాన్యతనిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, డీఆర్ఓ ప్రేమ్ రాజు, డీఆర్డీఓ సన్యాసయ్య, సీఎఫ్ఓ దామోదర్ రెడ్డి, డీఏఓ యాదగిరి, డీఐఈఓ సులోచన రాణి, డీబీసీడీఓ విశాల్, డీఎస్సీడీఓ లత, మిషన్ భగీరథ ఈఈ అరుణాకర్, ఇంట్రా ఈఈ శ్రీనివాసరావు, జీఎం ఇండస్ట్రీస్ భారతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వి బి జి రాంజీ పనులను తనిఖీ చేసిన అడిషనల్ పీడీ హరీష్ కుమార్

**చిట్యాల నవంబర్ 13(ప్రజా జ్యోతి):**

చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో విబ్జీ రాంజీ పనులను నల్లగొండ జిల్లా డీఆర్డీఓ అడిషనల్ పీడీ హరీష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బోడగుట్టకు జరుగుతున్న కందకాల పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీల హాజరు 8 గంటల లోపే కొట్టాలని, కూలీలకు 308 రూపాయలు కొలతల ప్రకారం పడే విధంగా కొలతలు పెట్టాలని మేట్లకు సూచించారు. అలాగే తగిన సమయానికి వచ్చి కొలతల ప్రకారం పని చేయాలని సూచించారు. జలసిరి వర్కులు రైతులకు విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. అదే విధంగా ప్రతి చిన్న, సన్నకారు రైతులు నీటి కుంటలు, నీటి నిల్వ పనులు చేసుకోవాలని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఏర్పాటు చేయాలని సర్పంచ్ కు మరియు ఫీల్డ్ అసిస్టెంట్ కు తెలిపారు. లేని కారణంగా డిగ్రీ, పీజీ చదివే విద్యార్థులకు, పనులకు వస్తామన్న ప్రతి కూలీలకు పనులు కల్పించాలని, గ్రామంలో అధికంగా కూలీలు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ ఏపీడీ మహేందర్ రెడ్డి, ఎంపీడీఓ జెల్ల పాండు, ఎంపీఓ కోటేశ్వరరావు, సర్పంచ్ సాగర్ల భాను శ్రీ బిక్షం, ఫీల్డ్ అసిస్టెంట్ మర్రి రమేష్, మేట్లు జనపాల మల్లిక, రూపని వనజ, రాస మల్ల సంధ్య, రాస మల్ల అజంతా, కూలీలు తదితరులు పాల్గొన్నారు.



# నీటి లభ్యత లేకుంటే వరి సాగు వద్దు.. ప్రత్యామ్నాయ పంటలే మేలు!

## – రైతులకు ఉద్యాన పంటలు,ఆయిల్ పామ్,

## సూక్ష్మ సేద్యంపై అవగాహన కల్పించాలి – ధాన్యం కొనుగోళ్లలో

## మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ అందేలా చూడాలి



**సూర్యాపేట కలెక్టరేట్ నవంబర్ 13 (ప్రజా జ్యోతి):**

రబీ 2026-27 సీజన్‌లో సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి లభ్యత లేని నేపథ్యంలో వరి సాగును తగ్గించి, ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రైతులను ఉద్యాన పంటలు, ఆయిల్ పామ్, కూరగాయల సాగు వైపు మళ్లించేందుకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.సూక్ష్మ సేద్య విధానాలను ప్రోత్సహిస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను రైతులు పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. శుక్రవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వ్యవసాయం, విద్య, భూసేకరణ, వీధి కుక్కల నియంత్రణ, వీబీజీ రాంజీ పథకం పనుల పురోగతిపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ పలు అంశాలపై సమీక్షించారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఐడీఓసీ నుంచి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

### ప్రత్యామ్నాయ పంటలతో రైతులకు లాభాలు

సీఎస్ సంజయ్ జాజు మాట్లాడుతూ,ప్రస్తుత నీటి లభ్యత పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించేలా వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు.పంటల వైవిధ్యీకరణ,ఖరీఫ్ పంటల ఉత్పాదకత పెంపు, రైతు ఐడీ నమోదు, కస్టమ్ హైరింగ్ కేంద్రాల ఏర్పాటు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రత్యామ్నాయ పంటలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ ప్రోత్సాహకాలు, పథకాల వివరాలను రైతులకు వివరించాలని ఆదేశించారు.ప్రైవేటు మార్కెట్‌లో జరుగుతున్న ధాన్యం కొనుగోళ్లను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. రైతులు ప్రైవేటు వ్యాపారులకు ధాన్యం విక్రయించినప్పటికీ కనీస మద్దతు ధరతో పాటు ప్రభుత్వం ప్రకటించిన క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మద్దతు ధర కంటే తక్కువకు ధాన్యం విక్రయించి రైతులు నష్టపోయే పరిస్థితి రాకూడదన్నారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిద్ధంగా ఉంచి, రైతుల వివరాల నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.

### విద్యార్థుల హాజరు 90 శాతానికి పెంచాలి

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది హాజరుపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎస్ సూచించారు. ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ (ఎఫ్ఆర్ఎస్) విధానం ద్వారా హాజరును పర్యవేక్షిస్తూ విద్యార్థుల హాజరును కనీసం 90 శాతానికి పెంచాలని ఆదేశించారు. పాఠశాలల వారీగా హాజరు శాతాన్ని నిరంతరం సమీక్షించాలని, డిజిటల్ అభ్యసన వేదికలైన ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ సేవలను వినియోగించుకొని విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచాలని సూచించారు.

### విద్యాసంస్థల నిర్మాణాలు వేగవంతం చేయాలి

రూసా 2.0, పీఎం ఉషా పథకాల కింద మంజూరైన 41 పనుల్లో 8 పూర్తికాగా, మరో 33 పనులు పురోగతిలో ఉన్నాయని సీఎస్ తెలిపారు. మంజూరైన నిధుల్లో ఇప్పటివరకు 41 శాతం మాత్రమే ఖర్చు చేసిన నేపథ్యంలో మిగిలిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించి పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.రాష్ట్రవ్యాప్తంగా రూ.11 వేల కోట్ల వ్యయంతో 87 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణాలు జరుగుతున్నాయని, ఇప్పటివరకు రూ.625 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. కలెక్టర్లు పనుల పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించాలని సూచించారు. రూ.1,108 కోట్లతో మంజూరైన 115 తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణ పనులను కూడా త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

### సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు ప్రాధాన్యత

ప్రభుత్వ అభివృద్ధి పనులు, ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎస్ ఆదేశించారు. ఇందుకు అవసరమైన నిధులను కలెక్టర్ల వద్ద అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. నిర్దిష్ట గడువులోగా భూసేకరణ పూర్తి చేసి ప్రాజెక్టుల నిర్మాణానికి మార్గం సుగమం చేయాలని, అవసరమైతే అదనపు నిధులు కూడా మంజూరు చేస్తామని పేర్కొన్నారు.

### వీధి కుక్కల నియంత్రణకు చర్యలు

గ్రామాలు, పట్టణాల్లో వీధి కుక్కల సమస్యను సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా పరిష్కరించాలని సీఎస్ సూచించారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో వీధి కుక్కలను గుర్తించి నిబంధనల ప్రకారం పునరావాస కేంద్రాలకు తరలించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.




### నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత

వీబీజీ రాంజీ పథకం కింద చేపట్టే పనుల్లో నీటి సంరక్షణ నిర్మాణాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సీఎస్ సూచించారు. గ్రామాల్లో నీటి నిల్వ, సంరక్షణకు ఉపయోగపడే నిర్మాణాలను విస్తృతంగా చేపట్టాలని, కాలువలను శుభ్రపరిచి అవసరమైన మరమ్మతు పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, డీఆర్ఓ ప్రేమ్ రాజు, డీఆర్డీఓ సన్యాసయ్య, సీఎఫ్ఓ దామోదర్ రెడ్డి, డీఏఓ యాదగిరి, డీఐఈఓ సులోచన రాణి, డీబీసీడీఓ విశాల్, డీఎస్సీడీఓ లత, మిషన్ భగీరథ ఈఈ అరుణాకర్, ఇంట్రా ఈఈ శ్రీనివాసరావు, జీఎం ఇండస్ట్రీస్ భారతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అబ్బో చలి గుప్పిట్లో పోచంపల్లి



**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి):**

చలికాలం తన ప్రతాపాన్ని చూపిస్తోంది. రోజురోజుకూ పెరుగుతున్న చలి తీవ్రతతో భూదాన్ పోచంపల్లి మండల ప్రజలు గజగజ వణుకుతున్నారు. ముఖ్యంగా తెల్లవారుజామున, రాత్రి వేళల్లో చలి తీవ్రత అధికంగా ఉండటంతో జనజీవనం కొంతమేర ప్రభావితమవుతోంది. ఉదయం సూర్యుడు కనిపించే వరకు చలి గాలులు ప్రజలను వణికిస్తున్నాయి. పలుచోట్ల పొగమంచు కమ్ముకోవడంతో రహదారులపై వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.చలి నుంచి రక్షణ పొందేందుకు ప్రజలు స్వెటర్లు, ఉన్ని దుస్తులు, మంకీ క్యాపులు ధరించడంతో పాటు ఇళ్ల ముందు చలిమంటలు వేసుకుంటున్నారు. ఉదయం వేళల్లో వాకింగ్‌కు వెళ్లేవారు, పనుల నిమిత్తం బయటకు వెళ్లే కూలీలు, చిరు వ్యాపారులు చలి తీవ్రతతో ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు చలి5 ప్రభావానికి గురయ్యే అవకాశం ఉండటంతో కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉంటున్నారు.మరోవైపు చలి కారణంగా ఉదయం వేళల్లో రహదారులపై రద్దీ తగ్గినట్లు కనిపిస్తోంది. వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు సైతం చలి నుంచి ఉపశమనం పొందేందుకు వెచ్చని దుస్తులు ధరించి పనులకు వెళుతున్నారు. సాయంత్రం వేళలు కాగానే చలి ప్రభావం మొదలవుతుండటంతో ప్రజలు త్వరగా ఇళ్లకు చేరుకుంటున్నారు. రానున్న రోజుల్లో చలి తీవ్రత ఎలా ఉంటుందోనన్న ఆందోళన ప్రజల్లో నెలకొంది. చలికాలంలో ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

# పెద్దవూర గురుకులంలో విద్యార్థులపై దాడులు..

# ర్యాగింగ్ కలకలం

## - అధికారుల నిర్లక్ష్యంతోనే
## ఘటనలు పునరావృతం..
## బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
## - వార్డెన్లను సస్పెండ్ చేయాలి
## -- ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కో-కన్వీనర్ యలమల గోపీచంద్








**పెద్దవూర, నవంబర్ 13, (ప్రజా జ్యోతి) :**

పెద్దవూరలోని సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో విద్యార్థులపై ర్యాగింగ్, దాడుల ఘటనలు చోటుచేసుకోవడం కలకలం రేపుతోంది. విద్యార్థుల భద్రతను పర్యవేక్షించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర హాస్టల్స్ కో-కన్వీనర్ యలమల గోపీచంద్ ఆరోపించారు.విద్యార్థులపై జరిగిన దాడి ఘటనను నిరసిస్తూ గురువారం ఏబీవీపీ నాయకులుపాఠశాలను సందర్శించారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్‌తో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. దాడికి గురైన విద్యార్థులు పి. దత్తు, కె. హేమంత్, డి. నాగచైతన్యలను పరామర్శించి, వారి నుంచి ఘటన వివరాలను సేకరించారు.పాఠశాలలోని ఇతర విద్యార్థులతోనూ మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.బాధిత విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం.. నవంబర్ 4వ తేదీన కొంతమంది విద్యార్థులు తమపై దాడికి పాల్పడ్డారని, తమ వద్ద ఉన్న ఆహార పొట్లాలను లాక్కొని, కింద పడేసి కొట్టారని వెల్లడించారు. ఈ విషయం బయటకు చెబితే చంపేస్తామని బెదిరించడంతో భయపడి ఇన్ని రోజులుగా మౌనంగా ఉన్నామని బాధితులు తెలిపినట్లు గోపీచంద్ పేర్కొన్నారు. దాడికి పాల్పడిన విద్యార్థులు మద్యం, ఇతర మాదకద్రవ్యాలు వినియోగించినట్లు బాధితులు ఆరోపించారని తెలిపారు. ఈ ఘటన నవంబర్ 11వ తేదీన వెలుగులోకి వచ్చినట్లు వివరించారు.గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు భద్రత కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, అయినప్పటికీ ర్యాగింగ్, దాడుల ఘటనలు జరుగుతుండటం ఆందోళనకరమని గోపీచంద్ అన్నారు. జిల్లా ఆర్‌సీఓ, డీఈఓ పర్యవేక్షణ లోపం, సంబంధిత హాస్టళ్ల నిర్వహణలో నిర్లక్ష్యంపై విచారణ జరిపించాలనిడిమాండ్ చేశారు.

### ఏబీవీపీ ప్రధాన డిమాండ్లు

విద్యార్థులపై దాడికి పాల్పడిన వారిపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి.దాడికి పాల్పడిన విద్యార్థులు ఉంటున్న ట్రైబల్ వెల్ఫేర్, ఎస్సీ హాస్టళ్ల వార్డెన్లను వెంటనే సస్పెండ్ చేయాలి.గురుకుల పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యంపై ప్రత్యేక విచారణ కమిటీ ఏర్పాటు చేయాలి.గత రెండేళ్లుగా ఖాళీగా ఉన్న గేట్ వాచ్‌మెన్ పోస్టును వెంటనే భర్తీ చేయాలి.ర్యాగింగ్, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, విద్యార్థుల భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.పాఠశాలలో విద్యార్థుల రక్షణకు పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలి.ఈ ఘటనపై జిల్లా కలెక్టర్, ఆర్‌సీఓ, ఆర్డీఓతో పాటు సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. విద్యార్థులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరింది. విద్యార్థుల భద్రత, న్యాయం కోసం ఏబీవీపీ నిరంతరం పోరాటం చేస్తుందని యలమల గోపీచంద్ స్పష్టం చేశారు.